TELANGANA RISING
CURE - PURE - RARE

www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి

EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:41 SATURDAY ,JUNE 20 ,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 41 శనివారం 20 జూన్ 2026 పేజీలు :8 వెల: 4/-

ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టాల్సి వస్తుందని ఊహించి ఉండరు

హంస కలం వార్త జూన్ 19

ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టాల్సి వస్తుందని ఎవ్వరూ కలలోనూ ఊహించి ఉండరని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించామన్నారు. శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా వెల్కమ్ కిట్స్ పంపిణీ, డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో పాటు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. '60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, వందలాది మంది యువత ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం సంపూర్ణంగా విశ్వసించాం. విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించాలని నిర్ణయించాం. -మిగతా2లో

రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది

- రాహుల్ జన్మదినం సందర్భంగా గాంధీ భవన్ లో కేక్ కట్ చేసిన మహేశ్ గౌడ్
- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాహుల్ లక్ష్యమని వెల్లడి
- కార్పొరేట్ పెత్తందారుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శ

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన... జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

హంస కలం వార్త జూన్ 19

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. సుమారు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) - 2026' కార్యక్రమాన్ని జూన్ 25 నుంచి చేపట్టనున్నారు. ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి - మిగతా2లో

మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం: మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్

హంస కలం వార్త జూన్ 19

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించిన సింగరేణి 'బాయిబాట' కార్యక్రమం తీవ్ర రాజకీయ వేడిని రగిల్చింది. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు. - మిగతా2లో

తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్.. ఎప్పుడంటే

- సర్వర్ మెయింటెనెన్స్ కారణంగా జూన్ 26 నుంచి 28 వరకు బంద్
- ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలవు రోజుల్లో నిర్వహణ పనులు
- ఐదేళ్లలో ఇదే మొదటి ప్రధాన అప్‌గ్రేడ్ అని తెలిపిన అధికారులు
- జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు పునఃప్రారంభం

మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి

ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి

హంస కలం వార్త జూన్ 19

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, పునరుజ్జీవన ప్రాజెక్టులో ఒక కీలక ముందడుగు పడింది. హైదరాబాద్‌లోని బాపూ ఘాట్ ను 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. -మిగతా2లో

సైబరాబాద్ పరిధిలో 163 సెక్షన్.. కఠిన ఆంక్షలు

హంస కలం వార్త జూన్ 19

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ ఉదంతం నేపథ్యంలో, జూన్ 21న నిర్వహించనున్న పునఃపరీక్షను అత్యంత పకడ్బందీగా జరిపేందుకు సైబరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన -మిగతా2లో

పుట్‌పాత్ పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

హంస కలం వార్త జూన్ 19

దేశంలో పాదచారుల భద్రతకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక కీలక తీర్పును వెలువరించింది. సక్రమంగా నిర్మించి, నిర్వహించే ఫుట్‌పాత్‌లపై నడవడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ - మిగతా2లో

అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా.. స్విట్జర్లాండ్ ప్రకటన

హంస కలం వార్త జూన్ 19

అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన కీలక చర్చలు వాయిదా పడ్డాయి. ఈ చర్చల్లో ఖతార్, పాకిస్థాన్ కూడా పాల్గొనాల్సి ఉంది. ఈ విషయాన్ని స్విట్జర్లాండ్ విదేశాంగ శాఖ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. చర్చల నిర్వహణకు - మిగతా2లో

రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా నవ భారత నిర్మాణం జరగాల్సి ఉంది

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నాంపల్లిలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం 'గాంధీ భవన్'లో వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భారీ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి, సమాన అవకాశాలు కల్పించడమే రాహుల్ గాంధీ ప్రధాన రాజకీయ లక్ష్యమని అన్నారు. "దేశంలో నిరుద్యోగం, నిత్యావసరాల ధరల పెరుగుదల వంటి కీలక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో తరచూ జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. యువతకు సరైన ఉపాధి అవకాశాలు దక్కాలంటే కేంద్ర ప్రభుత్వ విధానాల్లో స్పష్టమైన మార్పు రావాలి" అని చెప్పారు. రాహుల్ గాంధీ ఆకాంక్షించిన విధంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, యువత సాధికారతతో కూడిన నవ భారత నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కేవలం కొద్దిమంది కార్పొరేట్ పెత్తందారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల హక్కుల రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం క్షేత్రస్థాయిలో పోరాడుతుందని స్పష్టం చేశారు.

అమెరికా-ఇరాన్ చర్చలు వాయిదా.. స్విట్జర్లాండ్ ప్రకటన

చర్చల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నామని, దానికి సంబంధించిన సన్నాహక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతానికి దీనిపై మరింత సమాచారం ఇవ్వలేమని పేర్కొంది. మరోవైపు, ఇరాన్‌తో సాంకేతిక చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేపట్టాల్సిన పర్యటన వాయిదా పడినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. అయితే, చర్చల కోసం సన్నాహాలు కొనసాగుతున్నాయని, ఇటీవల కుదిరిన అవగాహన ఒప్పందం అమలు లక్ష్యంగా తదుపరి దశ చర్చలు ప్రారంభించడంపై ఇరుపక్షాలు దృష్టి సారించాయని తెలిపింది. "లాజిస్టిక్స్ పరమైన అంశాలు ఎప్పుడూ సులభంగా ఉండవు" అని వైట్‌హౌస్ ప్రతినిధి పేర్కొన్నారు. అంతకుముందు, వైట్‌హౌస్‌లో మాట్లాడిన వాన్స్.. ఈ వారాంతంలోనే చర్చలు ప్రారంభం కావచ్చని అంచనా వేశారు. అయితే, ఇరాన్ నుంచి ప్రతినిధులు బయటకు రావడం అంత సులభం కాదని, సమన్వయం సవాలుగా మారిందని ఆయన అంగీకరించారు. అమెరికా బృందానికి తానే నాయకత్వం వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటికే కుదిరిన రాజకీయ ఒప్పందాన్ని ఆచరణలో పెట్టడం, దాని అమలు, పర్యవేక్షణ, నిబంధనలపై స్పష్టత కోసం ఈ చర్చలు జరగాల్సి ఉంది. "మేము మాటలను నమ్మం. చేతలను, ప్రవర్తనను మాత్రమే విశ్వసిస్తాం" అని వాన్స్ పేర్కొంటూ, చర్చల్లో అమెరికా వైఖరి ఎలా ఉండబోతోందో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి కొత్త షెడ్యూల్‌ను ప్రకటించనప్పటికీ, వీలైనంత త్వరగా చర్చలు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.

ఫుట్‌పాత్ పై నడక ప్రాథమిక హక్కు: సుప్రీంకోర్టు కీలక తీర్పు

మోటారు వాహనాల రాకపోకల కంటే పాదచారుల హక్కులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ధర్మాసనం తేల్చి చెప్పింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఏ.ఎస్. చందూర్‌కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(డి) (దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా సంచరించే హక్కు), ఆర్టికల్ 21 (జీవించే హక్కు)లలో భాగంగానే ఫుట్‌పాత్‌పై నడిచే హక్కు కూడా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. గౌరవప్రదమైన జీవనానికి సురక్షితమైన ఫుట్‌పాత్‌లు అత్యవసరమని, వాటిని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జస్టిస్ నరసింహ తన తీర్పులో వివరించారు. కర్ణాటకలో చోటుచేసుకున్న ఒక విషాద ఘటన ఈ తీర్పునకు నేపథ్యంగా నిలిచింది. పాఠశాలకు వెళుతున్న ఒక బాలుడిని లారీ ఢీకొట్టడంతో అతడు మరణించాడు. ఆ ప్రాంతంలో సరైన ఫుట్‌పాత్ లేకపోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని తేలింది. ఈ కేసులో బాధితుడి కుటుంబానికి చెల్లించాల్సిన పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.11.44 లక్షలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని నగరాల్లో ఫుట్‌పాత్‌లు సక్రమంగా లేకపోవడం, ఆక్రమణలకు గురికావడం లేదా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను కోర్టు ప్రస్తావించింది. దీనిని ఒక నాగరికతా సమస్యగా న్యాయస్థానం అభివర్ణించింది. రహదారులు ఉన్న ప్రతిచోటా ఫుట్‌పాత్‌లను నిర్మించి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, పంచాయతీలదేనని గుర్తు చేసింది. పాదచారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని సూచించింది.

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రక్షాళన... జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే

ఈ కార్యక్రమ సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి గురువారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారులు (డీఈఓలు), ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓలు), అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రక్రియలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి, వాటిని ధృవీకరిస్తారు. నకిలీ, మరణించిన మరియు చిరునామా మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 35,000 మందికి పైగా బీఎల్ఓలు, దాదాపు 26,000 మంది బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించనున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టాల్సి వస్తుందని ఊహించి ఉండరు

తెలంగాణ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం సంపూర్ణంగా విశ్వసించాం. విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించాలని నిర్ణయించాం. అందుకే బడ్జెట్‌లో విద్య కోసం 8.5 శాతం నిధులు కేటాయించాం. విద్యాభివృద్ధికి ప్రభుత్వం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఖర్చుగా కాదు.. భవిష్యత్తు తరాల కోసం పెట్టుబడిగా మేం భావిస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు.. విద్యకు ప్రాధాన్యం ఇవ్వలేదు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచలేదు. మేం అధికారంలోకి రాగానే వాటి ఛార్జీలు పెంచాం. ప్రభుత్వ పాఠశాలలు మూసివేసి విద్యా వ్యవస్థను విధ్వంసం చేశారు. విద్యాశాఖకు మంత్రి లేడంటూ కొందరు మాట్లాడుతున్నారు. పదేళ్లు వాళ్లు చేసిన విధ్వంసంతో వందేళ్ల నష్టం జరిగింది' అని రేవంత్ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. 'అందుకే విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసి పేదలకు విద్య అందించాలని ఆ శాఖను నా వద్దే పెట్టుకున్నా. ప్రీప్రైమరీ విధానం తీసుకొచ్చి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టాల్సి వస్తుందని ఎవ్వరూ కలలోనూ ఊహించి ఉండరు. ఆరుట్ల పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతో అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించి తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపబోతున్నాం. రాబోయే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేశాం. ఏఐ తుపాన్‌తో కోట్లాది మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అందుకే బ్లూ కాలర్ జాబ్స్ వైపు దృష్టి సారించాం. యువతకు నైపుణ్య శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపట్టాం' అని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. విద్యార్థులకు ఇంగ్లీష్‌తో పాటు జర్మనీ, జపాన్ భాషను కూడా నేర్పిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. "ఐటీఐలను ఏటీసీలుగా మార్చాం. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. మీలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి పదునుపెట్టి గొప్పవాళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. సోషల్ వెల్ఫేర్‌లో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, రాజకీయ నాయకులుగా ఎదగాలి. మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి. దేశాన్ని నడిపించే శక్తిగా ఎదగాలి. రేపటి భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది. మీ తలరాతను మార్చేది చదువొక్కటే. మీరు చదవండి.. మీకు ఏం కావాలో ఇచ్చే బాధ్యత మీ రేవంతన్న తీసుకుంటాడు. 27.50 లక్షల మంది విద్యార్థులకు ఇవాళ యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ అందిస్తున్నాం. తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా, స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణలో మూడు రోజులు రిజిస్ట్రేషన్లు బంద్.. ఎప్పుడంటే

తెలంగాణ వ్యాప్తంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, ఇతర అనుబంధ ఆన్‌లైన్ సేవలు మూడు రోజుల పాటు నిలిచిపోనున్నాయి. సర్వర్ల నిర్వహణ, అప్‌గ్రేడేషన్ పనుల కారణంగా జూన్ 26 నుంచి 28వ తేదీ వరకు ఈ సేవలు అందుబాటులో ఉండవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ స్పష్టం చేసింది. దాదాపు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ కీలకమైన నిర్వహణ పనుల ద్వారా సర్వర్ల పనితీరును, భద్రతను మరింత మెరుగు పరచనున్నట్లు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత వేగవంత మైన, సులభతరమైన సేవలు అందించడమే ఈ అప్‌గ్రేడేషన్ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ షట్‌డౌన్‌ను సెలవు దినాల్లో నిర్ణయించారు. జూన్ 26న మొహర్రం పబ్లిక్ హాలిడే, జూన్ 28 ఆదివారం కావడంతో కేవలం ఒకే ఒక పనిదినమైన జూన్ 27 (శనివారం) మాత్రమే సేవలపై ప్రభావం పడనుంది. ఇప్పటికే జూన్ 27వ తేదీ కోసం స్లాట్లు బుక్ చేసుకున్న వారికి, వాటిని జూన్ 25వ తేదీకి మార్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మూడు రోజుల పాటు రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్, ఆన్‌లైన్ పోర్టల్స్‌లు పనిచేయవు. జూన్ 29వ తేదీ నుంచి సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని, పౌరులు దీనికి అనుగుణంగా తమ పనులను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

మూసీ రివర్ ఫ్రంట్ కు కేంద్రం అనుమతి.. ధన్యవాదాలు తెలిపిన రేవంత్ రెడ్డి

ఈ ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు వీలుగా కేంద్రం పని అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అనుమతుల ప్రకారం... ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని సుమారు రూ. 533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల రక్షణ శాఖ భూమిని గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అభివృద్ధి పనుల కోసం వినియోగించుకోవడానికి కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది. లీగల్, డిఫెన్స్ నిబంధనల ప్రకారం ఇరు ప్రభుత్వాల మధ్య జరిగిన సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం ఈ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియకు కేంద్ర రక్షణ శాఖ తుది ఆమోదం తెలిపింది. దీంతో బాపూఘాట్ పరిసరాల్లో ప్రతిపాదిత అంతర్జాతీయ స్థాయి స్మారక చిహ్నాలు, పర్యాటక హంగుల నిర్మాణానికి ఉన్న ప్రధాన లీగల్ అడ్డంకులు తొలగిపోయాయి. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అనుమతులు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. "మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధికి సంబంధించి మా ప్రభుత్వం పెట్టుకున్న సుదూర లక్ష్యాలు సాధించడంలో ఇదో చారిత్రాత్మక మైలురాయి. మూసీ పరివాహక ప్రాంతాన్ని కేవలం కాంక్రీట్ కట్టడాలుగా కాకుండా.. పర్యావరణ, సాంస్కృతిక, అద్భుతమైన ప్రజా ఆస్తిగా మార్చడమే మా ప్రభుత్వ ప్రధాన సంకల్పం" అని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన క్లియరెన్స్‌తో మూసీ ఫేజ్-1 పనులు మరింత వేగవంతం కానున్నాయి.

సైబరాబాద్ పరిధిలో 163 సెక్షన్.. కఠిన ఆంక్షలు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీ ఉదంతం నేపథ్యంలో, జూన్ 21న నిర్వహించనున్న పునఃపరీక్షను అత్యంత పకడ్బందీగా జరిపేందుకు సైబరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు విధిస్తూ సీపీ డాక్టర్ ఎం. రమేశ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 ప్రకారం ఈ ఆంక్షలు అమలులోకి రానున్నాయి. ఆదివారం (జూన్ 21) ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల నుంచి 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, కేంద్రాలకు 100 మీటర్ల లోపు ఉన్న ఇంటర్నెట్ కేఫ్‌లు, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. అయితే, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సైనిక అధికారులు, హోంగార్డులతో పాటు అంత్యక్రియల ఊరేగింపులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు కల్పించారు. మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్ష పత్రం లీకైనట్లు ఆరోపణలు రావడం, దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆ పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంపై ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు కొనసాగుతుండగా, జూన్ 21న పునఃపరీక్ష నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 73,000 మంది విద్యార్థులు 208 కేంద్రాల్లో ఈ పరీక్షకు హాజరుకానున్నారు. ఈ రీటెస్ట్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు జూలైకి వాయిదా వేయడంతో పరీక్ష నిర్వహణకు మార్గం సుగమమైంది. ఇప్పటికే నెలకొన్న అనిశ్చితి, మానసిక ఒత్తిడితో ఆందోళన చెందుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ, పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

మధ్యలోకి వస్తే ఖబడ్దార్.. మళ్లీ వెంటబడి ఓడిస్తాం: మంత్రి శ్రీధర్ బాబుకు కవిత మాస్ వార్నింగ్

"కార్మికులకు, మాకు మధ్య రావాలని చూస్తే ఖబడ్దార్. గతంలో చేసిన తప్పులకే నిన్ను వెంటబడి ఓడించాం. మళ్లీ అదే పునరావృతమైతే వచ్చే ఎన్నికల్లోనూ నిన్ను వెంటాడి మరీ ఓడిస్తాం" అంటూ మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె మాస్ వార్నింగ్ ఇచ్చారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా కల్వకుంట్ల కవిత అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు అండర్‌గ్రౌండ్ మైన్‌లోకి దిగి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. నల్లబొగ్గు బావుల్లో కార్మికులు పడుతున్న కష్టాలను, ప్రాణసంకట పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒక కార్మికుడు తను అనుభవిస్తున్న ఇబ్బందులను వివరిస్తుండగా కవిత తీవ్ర చలనానికి లోనై మైన్ లోపలే కంటతడి పెట్టారు. కార్మికులకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, హక్కుల సాధన కోసం పోరాడుతామని భరోసానిచ్చారు. అనంతరం బొగ్గు గని వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై, సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఉత్తర తెలంగాణకు ఆర్థిక వెన్నెముకగా నిలిచిన సింగరేణి సంస్థకు ప్రస్తుత ప్రభుత్వమే పెద్ద విద్రోహిగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి దాదాపు రూ. 50 వేల కోట్ల బకాయిలు పెట్టడం వల్లే సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అధికారులకు ప్రొడక్షన్ టార్గెట్లు పెంచడంపై ఉన్న శ్రద్ధ... కార్మికులకు కనీస సౌకర్యాలు, ఆధునిక పనిముట్లు కల్పించడంపై లేదని మండిపడ్డారు. "అండర్‌గ్రౌండ్ మైనింగ్‌లో మెషినరీని అప్‌గ్రేడ్ చేయడం లేదు. మ్యాన్ చైర్ మీద 45 నిమిషాల పాటు ప్రయాణించడం వల్ల కార్మికులు తీవ్రమైన వెన్నునొప్పితో బాధపడుతున్నారు. సింగరేణిలో ఇప్పటికీ బ్రిటిష్ కాలం నాటి దోపిడీ వ్యవస్థ నడుస్తోంది. జేఎంఐటీ లో ఉన్న వారికి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ప్రమోషన్లు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు" అని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సింగరేణి కార్మికులను కలవకుండా ఉండేందుకు గత నాలుగు రోజులుగా పోలీసులు ఆంక్షలు పెడుతూ అడ్డుకుంటున్నారని కవిత ఆరోపించారు. అసలు సింగరేణి పరిధిలోకి పోలీసులకు అనుమతే లేదని, గేట్ మీటింగ్‌కు వస్తే కార్మికుల జీతాలు కట్ చేస్తామని యాజమాన్యం బెదిరించడం దుర్మార్గమన్నారు. ఒక్క కార్మికుడి జీతం కట్ చేసినా తాను ఇక్కడే గని ముందే ధర్నాకు కూర్చుంటానని హెచ్చరించారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో హెచ్ఎంఎస్ (ఎమీ) ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

సంపాదకీయం

ఏఐకీ సరిహద్దులా?

ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏఐ) రూపంలో ప్రారంభమైన కొత్త విప్లవం, మానవ నాగరికతను కొత్త దిశలో నడిపిస్తోంది. అయితే అదే సమయంలో ఒక కీలకమైన ప్రశ్నను కూడా ముందుకు తెస్తోంది. భూమిపై ఉన్న సరిహద్దులు సరిపోలేదన్నట్లు ఇకపై అత్యాధునిక సాంకేతికతలకు కూడా దేశాల వారీగా సరిహద్దులు ఏర్పడతాయా? ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చకు కారణమైన ఆంత్రోపిక్ వివాదం ఈ ప్రశ్నను మరింత బలంగా వినిపిస్తోంది. అత్యాధునిక ఏఐ మోడళ్లపై జాతీయ భద్రత, సైబర్ భద్రత పేరుతో ఆంక్షలు విధించాలనే ఆలోచన కేవలం ఒక సంస్థకు సంబంధించిన విషయం కాదు. ఇది భవిష్యత్తులో ప్రపంచం ఏఐని ఎలా చూడబోతోందో చెప్పే సంకేతం. ఒకప్పుడు చమురు ఎవరి వద్ద ఉందో వారే ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేశారు. ఆ తర్వాత అణు సాంకేతికత ప్రపంచ శక్తి సమీకరణాలను నిర్ణయించింది. ఇటీవల సెమీ కండక్టర్ చిప్స్‌పై ఆధిపత్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారింది. ఇప్పుడు అదే స్థానాన్ని కృత్రిమ మేధస్సు ఆక్రమిస్తోంది. ఏఐ ఇకపై ఒక సాధారణ సాఫ్ట్‌వేర్ కాదు. అది ఒక దేశ ఆర్థిక శక్తిని, సైనిక సామర్థ్యాన్ని, పరిశోధన వేగాన్ని, సైబర్ భద్రతను, అంతర్జాతీయ ప్రభావాన్ని నిర్ణయించే వ్యూహాత్మక ఆస్తిగా మారుతోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రభుత్వాలు ఏఐని కేవలం మార్కెట్ ఉత్పత్తిగా కాకుండా జాతీయ భద్రతా సాధనంగా చూడటం ప్రారంభించాయి. దీనిలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే నేటి ఫ్రంటియర్ ఏఐ మోడళ్లు కేవలం సంభాషణలు చేసే చాట్‌బాట్లు కావు. అవి లక్షల పేజీల సమాచారాన్ని విశ్లేషిస్తాయి. క్లిష్టమైన శాస్త్రీయ పరిశోధనలకు సహకరిస్తాయి. సాఫ్ట్‌వేర్ కోడ్‌ను రాస్తాయి. వైద్య రంగం నుంచి రక్షణ రంగం వరకు అనేక వ్యవస్థల పనితీరును ప్రభావితం చేస్తాయి. ఈ సామర్థ్యాలే వాటిని అసాధారణంగా, శక్తిమంతంగా మారుస్తున్నాయి. ఇక్కడే ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతోంది. ఇంతటి శక్తి కలిగిన సాంకేతికత పూర్తిగా అందరికీ అందుబాటులో ఉండాలా? లేక కొన్ని పరిమితులు అవసరమా? చరిత్ర చెబుతున్న ఒక వాస్తవం ఏమిటంటే... అపార శక్తి ఉన్న ప్రతి సాంకేతికత చివరకు నియంత్రణల పరిధిలోకి వచ్చింది. అణుశక్తి అందరికీ అందుబాటులో లేదు. అత్యాధునిక ఆయుధ సాంకేతికతలపై ఆంక్షలు ఉన్నాయి. సూపర్ కంప్యూటర్ల ఎగుమతులపై కూడా ఎన్నో దేశాలు పరిమితులు విధించాయి. ఇప్పుడు అదే తర్కం ఏఐ విషయంలో వినిపిస్తోంది. అయితే ఏఐ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. ఎందుకంటే అణు సాంకేతికత కొద్ది దేశాలకు మాత్రమే పరిమితం. కానీ ఏఐ మాత్రం ప్రపంచవ్యాప్తంగా లక్షలాది పరిశోధకుల, డెవలపర్ల, విద్యార్థుల సహకారంతో అభివృద్ధి చెందుతోంది. దీనిపై అతిగా నియంత్రణలు విధిస్తే ఆవిష్కరణలు మందగించే ప్రమాదం ఉంది. జ్ఞానం కొద్ది దేశాల చేతుల్లోనే కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంది. ఫలితంగా సాంకేతిక అసమానతలు మరింత పెరగవచ్చు. అంతేకాదు, ఏఐపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రపంచం కొత్త తరహా డిజిటల్ శీతల యుద్ధంలోకి ప్రవేశించే ప్రమాదం కూడా ఉంది. ఒకవైపు అమెరికా, మరోవైపు చైనా, మధ్యలో యూరప్, ఇతర దేశాలు తమ ఏఐ పర్యావరణ వ్యవస్థలను నిర్మించుకునే దిశగా వెళితే ఇంటర్నెట్ యుగంలో మనం చూసిన ఓపెన్ గ్లోబల్ సహకారం క్రమంగా తగ్గిపోవచ్చు. భవిష్యత్తులో ఒక దేశంలో అందుబాటులో ఉన్న ఏఐ మరో దేశంలో నిషేధించే పరిస్థితులు కూడా రావచ్చు. ఈ నేపథ్యంలో భారతదేశం పాత్ర అత్యంత కీలకంగా మారుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా, అత్యంత వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, అపారమైన సాఫ్ట్‌వేర్ ప్రతిభ, విభిన్న భాషా సంపద... ఇవన్నీ భారతదేశానికి ప్రత్యేక బలం. కానీ ఈ బలం కేవలం వినియోగదారుల సంఖ్యకే పరిమితమైతే ప్రయోజనం ఉండదు. భవిష్యత్తులో ఏఐ ఆధిపత్యం ప్రపంచ రాజకీయాలను నిర్ణయించే స్థాయికి చేరుకుంటే, ఇతర దేశాల మోడళ్లను ఉపయోగించే దేశంగా కాకుండా సొంత సాంకేతిక సామర్థ్యాన్ని నిర్మించుకున్న దేశంగా భారత్ నిలవాలి. అందుకే ఇండియా ఏఐ మిషన్, స్వదేశీ లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు, దేశీయ డేటా సెంటర్లు, అధునాతన కంప్యూటింగ్ మౌలిక వసతులు, చిప్ తయారీ సామర్థ్యాలు, భారతీయ భాషల కోసం ప్రత్యేక ఏఐ వ్యవస్థల అభివృద్ధి అత్యవసరంగా మారాయి. ఇది కేవలం సాంకేతిక అభివృద్ధి కోసం కాదు. భవిష్యత్తు డిజిటల్ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి కూడా అవసరం. అయితే ప్రపంచం ముందు ఉన్న అసలు సవాలు మరొకటి. భద్రత పేరుతో ఆవిష్కరణలను అణచివేయకూడదు. అదే సమయంలో స్వేచ్ఛ పేరుతో ప్రమాదాలను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. ఈ రెండింటి మధ్య సమతుల్యతను కనుగొనడమే రాబోయే దశాబ్దంలో ప్రపంచ ప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు. ఆంత్రోపిక్ వివాదం త్వరలో ముగిసిపోవచ్చు. ఆంక్షలు ఎత్తివేయవచ్చు. కానీ, ఈ సంఘటన ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. కృత్రిమ మేధస్సు ఇకపై కేవలం ఒక సాంకేతిక ఉత్పత్తి కాదు. అది భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థలను, జాతీయ భద్రతను, అంతర్జాతీయ శక్తి సమీకరణాలను, దేశాల ప్రభావాన్ని నిర్ణయించే వ్యూహాత్మక సాధనం. అందుకే రేపటి ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన ప్రశ్న 'ఎవరి వద్ద అత్యంత తెలివైన ఏఐ ఉంది?' అనేది కాకపోవచ్చు. 'ఆ ఏఐని నియంత్రించే శక్తి ఎవరి చేతుల్లో ఉంది?' అన్నదే కావచ్చు. ప్రపంచం ఇప్పుడు ఒక కొత్త యుగం ద్వారం వద్ద నిలబడి ఉంది. ఆ యుగంలో దేశాల మధ్య సరిహద్దులు కేవలం భూమిపైనే కాదు... డేటాలో, చిప్స్‌లో, ఆల్గోరిథమ్‌లలో, కృత్రిమ మేధస్సులో కూడా కనిపించే అవకాశం ఉంది. అదే జరిగితే, భవిష్యత్తు ప్రపంచ రాజకీయాల కేంద్ర బిందువు భౌగోళిక పటాలు కాదు... డిజిటల్ పటాలే అవుతాయి.

ఆర్థిక వివేకం లేని అధికార లాలస





ఇప్పటికి కనీసం ఒక ఏడాది కాలంగా భారత ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఆరోగ్యకరంగా లేదు. రూపాయి విలువ బాగా పడిపోయింది, దేశం నుంచి పెట్టుబడి తరలిపోతోంది. దేశీయ ప్రైవేట్ మదుపులు వెనుకబడ్డాయి. వినియోగ డిమాండ్ తగ్గిపోయింది. వస్తూత్పత్తి రంగం స్తబ్ధమయింది. సంపన్నులు, అంతగా సంపన్నులు కాని వారి మధ్య ఆర్థిక వ్యత్యాసాలు వేగంగా పెరుగుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా అగ్రగామి ఐటీ కంపెనీల షేర్ల విలువలు పడిపోతున్నాయి. ఈ బహువిధ సమస్యలన్నిటినీ మార్కెట్ మూడ్ ప్రతిబింబిస్తోంది. ప్రధాన సూచీలు అన్నీ రెండు సంవత్సరాల క్రితం ఎక్కడ ఉన్నాయో ఇప్పుడూ అక్కడే ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రతను అంగీకరించి వాటిని అధిగమించేందుకు అవసరమైన సంస్కరణలకు సత్వరమే శ్రీకారం చుట్టాలని మోదీ ప్రభుత్వానికి పలువురు ఆర్థికవేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. జాతీయ దినపత్రికలలో ఈ విషయమై వారు వ్యాసాలు రాస్తున్నారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ప్రారంభమైన తరువాత ఆ వ్యాసాలు దాదాపు ప్రతి రోజూ ప్రచురితమవుతున్నాయి. గ్యాస్, ఎరువులు, ఇతర సరుకుల మార్కెట్లపై యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతోంది. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపించే నిధులు తగ్గిపోయాయి. తత్ఫలితంగా మన విదేశీ మారకద్రవ్య నిల్వలు మరింతగా తగ్గిపోయాయి. కస్టమ్స్ అధికారులు, పన్ను వసూళ్ల యంత్రాంగంతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించేలా చేయడంతో సహా పలు సంస్కరణ చర్యలను ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. ఆరోగ్య భద్రత, విద్యపై మరింత ఎక్కువగా ఖర్చు చేయాలని, శ్రమ సాంద్ర వస్తూత్పత్తి రంగాన్ని ప్రోత్సహించాలని, మదుపు దారులకు సమా నావకాశాలు సృష్టించాలని, తమకు ప్రీతిపాత్రులైన పెట్టుబడిదారులు మాత్రమే అత్యధిక ప్రాజెక్టులను స్వాయత్తం చేసుకోకుండా నిరోధించాలని, ఎరువుల, విద్యుత్ సబ్సిడీలను తగ్గించాలని, బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్షకు స్వస్తి చెప్పాలని, ఆర్థిక వ్యవహారాల సంబంధిత మంత్రిత్వ శాఖలలో అత్యున్నత బాధ్యతల్లో ఉండి తమ విధ్యుక్త ధర్మాలను సమర్థంగా నిర్వహించని రాజకీయవేత్తలు, అధికారుల స్థానంలో బాగా సమర్థులైన, దీక్షాదక్షతలు ఉన్న వారిని నియమించాలని కూడా ఆర్థికవేత్తలు స్పష్టంగా సూచిస్తున్నారు. మన ప్రముఖ ఆర్థికవేత్తల సిఫారసులు కుల మతాలు, జెండర్, ప్రాంతాలు, రాజకీయ విశ్వాసాలకు అతీతంగా సమస్త భారతీయులకు సంక్షేమం, ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నాయనడంలో సందేహం లేదు. వారి సూచనలకు అదనంగా నేనూ నా సొంత సూచన ఒకటి చేయదలిచాను: ఎల్లెడలా వాయు, నీటి కాలుష్యాన్ని పెంపొందిస్తూ నేల సారాన్ని క్షీణింపజేస్తున్న, అడవులను నిర్మూలిస్తున్న పర్యావరణ విధ్వంసాన్ని అరికట్టాలి. కేంద్ర ప్రభుత్వం ఈ సిఫారసులను అంగీకరించి, వాటి అమలుకు పటిష్ఠ చర్యలు చేపడుతుందా? ఈ ప్రశ్నకు సమాధానం వ్యతిరిక్తంగా ఉంటుందని ఈ కాలమిస్టు విశ్వసిస్తున్నాడు. కేంద్ర ప్రభుత్వంలో అతి ముఖ్యులైన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్ షాలను ప్రేరేపిస్తున్న ఉద్దేశాలు, సంకల్పాలు ఏమిటో నిశితంగా పరిశీలిస్తే ఆ సమాధానం సరైనదని స్పష్టమవుతుంది. నా అవగాహన ప్రకారం, ప్రధానమంత్రిని మూడు ఆకాంక్షలు ప్రభావితం చేస్తున్నాయి. మొదటిది.. సాధ్యమైనంత వరకు పదవిలో కొనసాగడం. మోదీ ఇప్పటికే 75 సంవత్సరాలు పైబడిన వయసులో ఉన్నారు. అంత వయసు ఉన్న నాయకులను పార్టీ 'మార్గదర్శక్ మండల్'కు పంపాలని ఆయనే స్వయంగా సిఫారసు చేశారు. వయసు పెరుగుతున్నా అధికారం నుంచి వైదొలిగేందుకు మోదీ సిద్ధంగా లేరు. సార్వత్రిక ఎన్నికలలో వరుసగా నాలుగో పర్యాయం కూడా విజయం సాధించాలనే పట్టుదల మోదీలో ప్రగాఢంగా ఉన్నది. తాను బహిరంగంగా విమర్శిస్తూ, రహస్యంగా అసూయపడుతున్న జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును అధిగమించడమే మోదీ అభిమతం. తన వ్యక్తి పూజను మరింతగా ప్రోత్సహించడం మోదీ రెండో ఆకాంక్ష. ప్రభుత్వ ధనాన్ని భారీ మొత్తంలో ఇందుకు వెచ్చిస్తున్నారు. పెట్రోల్ పంపులు, విమానాశ్రయాలు, రైళ్లు, రైల్వే స్టేషన్లు ఇంకా డజన్ల కొద్దీ వేర్వేరు ప్రదేశాలలో సర్వే సర్వత్రా మోదీ బొమ్మ కనిపిస్తూనే ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ప్రదేశాలన్నిటిలోనూ మోదీ మీకు దర్శనమిస్తూనే ఉంటారు. ప్రధానమంత్రి స్వాతిశయానికి అవధులు లేవు. సదా ప్రజల దృష్టిలో ఉండాలని, సకల జనుల చేత ఆరాధింపబడాలని ఆయన ప్రగాఢంగా కోరు కుంటారు. ఎలాగైనా సరే 'హిందూ రాష్ట్ర'ను సృష్టించడం ఆయన మూడో ఆకాంక్ష. పన్నెండేళ్ల క్రితం 2014లో 'సబ్‌కా సాథ్, సబ్ కా వికాస్'కు కృషి చేస్తానని ప్రధానమంత్రి వాగ్దానం చేశారు. అయితే ఇచ్చినంత వేగంగానే ఆయన ఆ వాగ్దానాన్ని విడిచిపెట్టారు. ఇప్పుడు ఆయన తనను తాను హిందువుల నాయకుడుగా మాత్రమే నివేదించుకుంటున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవంలో ఆయన పూజలు, సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణ అమృతోత్సవాలు మొదలైనవి అందుకు ఉదాహరణలు. నరేంద్ర మోదీ మూడు ఆశయాలలో అమిత్ షా రెండిటిని పూర్తిగా పంచుకుంటున్నారు: తనకు మరింతగా రాజకీయ అధికారం, హిందూ మెజారిటేరియనిజంను ప్రోత్సహించడం. ఎన్నికల కార్యకలాపాలలో ఆయన అంతకంతకూ ఎక్కువ సమయాన్ని గడపడం, ప్రభుత్వ వ్యవహారాలపై పెరుగుతున్న ఆయన ప్రభావం ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి: అమిత్ షా ఇంకెంత మాత్రం తననుతాను మోదీ విధేయ అనుయాయిగా కాకుండా మోదీకి అనివార్య రాజకీయ వారసుడుగా భావించుకుంటున్నారు. మోదీ వలే అమిత్ షా కూడా హిందూ రాష్ట్రను సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయన ఆశిస్తున్న హిందూ రాజ్యంలో ఇతర మతాల వారు... ముఖ్యంగా ముస్లింలు ద్వితీయశ్రేణి పౌరులుగా మాత్రమే ఉంటారు. హిందూ రాష్ట్ర స్వప్న సాకారానికి అమిత్ షా తన బాస్‌కంటే ఎక్కువగా కృషి చేస్తున్నారు. ముస్లింలను నిందించడం ఆయనకొక నిత్య వ్యాపకం. తమ రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకుని, విస్తరింపజేసుకోవడమే మోదీ, షాల పరమ ధ్యేయం. ఈ లక్ష్యం పైనే వారు తమ మనసును కేంద్రీకరించారు. పరస్పర సంబంధమున్న నాలుగు పరస్పర రీతుల్లో వారు ఆ లక్ష్యసాధనలో సఫలమయ్యారు. మొదటిది.. సంఘటిత హిందూ ఓటు బ్యాంకు నిర్మాణం. ముస్లిం మైనారిటీలు తమపై పెత్తనం చేసే రోజులు వస్తాయనే భయభ్రాంతులను హిందువులలో సృష్టిస్తున్నారు. తద్వారా వారిలో 60శాతం మంది బీజేపీకి ఓటు వేస్తే ఆ పార్టీ ఓట్ల వాటా ఇంచుమించు 45శాతంగా లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుంది. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఈ ఓటు బ్యాంకు సరిపోతుంది. రెండోది.. మహిళలు, రైతులు మొదలైన సామాజిక వర్గాలకు క్రమబద్ధంగా నగదు చెల్లింపులు చేయడం. ఈ చెల్లింపుల సొమ్ము స్వల్పమే అయినా ప్రభుత్వం తమకు ఏదో ఒకటి చేస్తుంది కదా అనే సంతృప్తి ఓటర్లలో కలుగుతుంది. మూడోది.. ప్రభుత్వ సంస్థలపై పూర్తి నియంత్రణ సాధించి తమ రాజకీయ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఉపయోగించడం. ఇప్పటికే ఎన్నికల సంఘం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ విధంగా దుర్వినియోగమవుతున్నాయి. నాల్గవది.. ఎంపిక చేసుకున్న పెట్టుబడిదారులను ప్రోత్సహించడం. ప్రభుత్వం నుంచి కాంట్రాక్టులు పొందిన ఆ కుబేరులు బీజేపీకి ఆర్థిక వనరులు సమకూర్చుతారు. జూన్ 2013లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోను, 14 రాష్ట్రాల లోను అధికారంలో ఉన్నది. అప్పట్లో బీజేపీ కేవలం నాలుగు రాష్ట్రాలలో మాత్రమే అధికారంలో ఉన్నది. 2014 నుంచి మూడు సార్వత్రిక ఎన్నికలను వరుసగా గెలిచిన బీజేపీ ఇప్పుడు 22 రాష్ట్రాలలో అధికారంలో ఉండగా కాంగ్రెస్ కేవలం ఐదు రాష్ట్రాలలో మాత్రమే అధికారంలో ఉన్నది. కాంగ్రెస్ పతనానికి కారణమేమిటి? పార్టీ నాయకత్వ అవివేకమే, బీజేపీ దశ తిరగడానికి ప్రధాన కారణం మోదీ--షాలు అనుసరించిన విజయసూత్రం: హిందూత్వ, సంక్షేమ సహాయాలు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, మరీ ముఖ్యంగా ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం. దేశ రాజకీయాలలో మోదీ--షా ద్వయానికి తిరుగులేని ప్రాబల్యం లభించడం, పత్రికా స్వాతంత్ర్యం అణచివేత, గోది మీడియా ప్రభావశీలత పెరుగుదల ఏకకాలంలో జరిగాయి. టెలివిజన్ విషయంలో స్వేచ్ఛను అణచివేయడమేగాక న్యూస్ యాంకర్లను ప్రతి పక్షాలపైకి ఉసిగొల్పారు. ఆ యాంకర్ మహానుభావులు ప్రతిపక్షాలను అదేపనిగా తప్పుపట్టడమే కానీ ప్రభుత్వ జవాబుదారీతనాన్ని రవ్వంత కూడా ప్రశ్నించే పాపానికి పోరు. ఇదిలా ఉండగా దేశ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యం మరింతగా దిగజారిపోతోంది. గల్ఫ్ యుద్ధంతో పెరిగిన చమురు ధరలు ఇంకా దిగిరాలేదు. ఈ నేపథ్యంలో మన ఆర్థికవేత్తలు ప్రతిపాదిస్తున్న సంస్కరణలు చాలా ముఖ్యమై నవేగాక అత్యవసరమైనవి కూడా. ప్రభుత్వానికి వాటిని అమలుపరిచే సంకల్పం ఉన్నదా అన్నది ప్రశ్న. కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో (పుకార్లు నిజమైతే) రాజకీయ పార్టీలతో సంబంధం లేని వృత్తి నిపుణుడు అయిన ఆర్థికవేత్త ఒకరు మంత్రి అయ్యేందుకు అవకాశమున్నది. అయితే ఆర్థిక నిపుణులు సూచిస్తున్న సంస్కరణలు సార్థకంగా అమలుపరుస్తారా? నరేంద్రమోదీ, అమిత్ షా గురించి మనకు తెలిసిన దాన్నిబట్టి సహజంగానే కొన్ని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి: ఆశ్రిత పక్షపాతాన్ని వారు ఎలా వదులుకుంటారు? స్వేచ్ఛా వాణిజ్య పోటీని ఎలా ప్రోత్సహిస్తారు? ప్రభుత్వ సంస్థలను మరింత సమర్థమైనవిగా, నిష్పాక్షికంగా ఎలా చేస్తారు? విధేయుల స్థానంలో నిపుణులను నియమిస్తారా? హిందూత్వవాదులు చట్టబద్ధ పాలనను ఉల్లంఘించకుండా ఎలా జాగ్రత్త వహిస్తారు?.. వీటన్నిటినీ తమ రాజకీయ లేదా వ్యక్తిగత ప్రయోజనాలకు హాని కలిగించని రీతిలో ఎలా చేస్తారు? చేయగలరు? సంస్కరణల తక్షణ ఆవశ్యకత గురించి సహేతుకంగా వాదించిన ఆర్థికవేత్తలను నేను అభిమానిస్తున్నాను, అభినందిస్తున్నాను. దేశం మేలు కోరి, వారు తమ నైతిక కర్తవ్యాన్ని ప్రశస్తంగా నిర్వహించారు. అయితే వారి అర్థవంతమైన సూచనలు చెవిటివాని ముందు శంఖం ఊదిన చందమే కావచ్చు సుమా!

విద్యార్థి విభాగానికి కొత్త సారథి..

-అభిరామ్‌కు కీలక బాధ్యతలు..
-ఎన్‌సీపీ విద్యార్థి విభాగానికి కొత్త సారథి..
-విద్యార్థుల గొంతుకగా నిలుస్తానన్న అభిరామ్..
-ఉమ్మడి జిల్లాలో పార్టీ విస్తరణపై దృష్టి..

హంస కలం వార్త జూన్ 19 మంచిర్యాల జిల్లా
ప్రతినిధి లింగంపల్లి మహేష్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జాతీయవాద కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగానికి కొత్త నాయకత్వం లభించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం, యువత హక్కుల పరిరక్షణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై సమర్థవంతమైన పోరాటానికి మరింత బలం చేకూర్చే ఉద్దేశంతో పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బచ్చలి అభిరామ్‌ను నియమించింది. ఈ మేరకు జాతీయవాద కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాంపెల్లి తిరుపతి అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం జిల్లాలోని పార్టీ శ్రేణులు, విద్యార్థి నాయకుల్లో ఉత్సాహాన్ని నింపింది. విద్యార్థుల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సామాజిక అంశాలపై చురుకుగా పనిచేస్తున్న అభిరామ్‌కు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువతను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించడంతో పాటు విద్యార్థి విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారనే నమ్మకాన్ని నాయకత్వం వ్యక్తం చేసింది. నియామకానంతరం బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన జిల్లా కార్యదర్శి కాంపెల్లి తిరుపతి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని చెప్పారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల భారం, వసతి సమస్యలు, ఉపాధి అవకాశాలు, విద్యా సౌకర్యాల కొరత వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ వారి గొంతుకగా నిలుస్తానని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, జిల్లాలోని ప్రతి కళాశాల, విద్యాసంస్థ స్థాయిలో పార్టీ విద్యార్థి విభాగాన్ని విస్తరించేందుకు ప్రత్యేక

కార్యాచరణ చేపడతానన్నారు. యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు, విద్యార్థుల హక్కుల సాధన కోసం ఉద్యమాలను నిర్వహించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతం, విద్యార్థి విభాగం విస్తరణ, యువతను ప్రజా సమస్యలపై చైతన్యవంతం చేయడం వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా తీసుకుని ముందుకు సాగనున్నట్లు బచ్చలి అభిరామ్ తెలిపారు. ఆయన నియామకంతో జిల్లాలో విద్యార్థి రాజకీయాలకు కొత్త ఊపు వస్తుందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది..

శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

(జూన్ - 19- హంస కలంవార్త)

చెరువు (ఐడియల్) ప్రాంతాన్ని పరిశీలించారు.. ప్రధానంగా హైడ్రా చేస్తున్న పనులను పరిశీలించి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 కోట్ల రూపాయలు కేటాయించి ఈ ప్రాంతాన్ని అత్యంత సుందరీ కరణంగా తీర్చిదిద్దామని దాంట్లో 9 కోట్లు ఖర్చు అయ్యాయని మిగతా నిధులను సుందరీకరణకు ఉపయోగించాలని కోరారు. అయితే అభివృద్ధి చేసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని హైదరాబాదులోనే అత్యంత సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు . అదే విధంగా హైదరాబాదులో హుస్సేన్ సాగర్ తర్వాత అత్యధికంగా వినాయక నిమజ్జనాలు, బతుకమ్మలు ఈ ప్రాంతంలోనే ప్రజలు ఎక్కువగా నిమజ్జనాలు చేస్తారని అందుకు సంబంధించి ఐదు ఎకరాలు నిమజ్జనాలకు కేటాయించి పాండును తయారు చేయాలని సూచించారు... అలాగే మియాపూర్ నుంచి వచ్చే వరద నీరుకు సంబంధించి హెచ్ఎండిఏ.. వాటర్ వర్క్స్ అధికారులకు సమన్వయ లోపం ఉండడం వల్ల ఆ పైప్ లైన్ నుంచి వచ్చే నీరు న్యూ బాలాజీ నగర్ లో వరదలా పారుతుందని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనినీ సరిచేయాల్సిన బాధ్యత వాటర్ వర్క్స్ అధికారులపై ఉందని సూచించారు మరియు ఖీూ స్థలాన్ని హైడ్రా డెవలప్ చేయాలని కోరారు.. అలాగే చెరువు సుంద్రీకరణ చేస్తున్న హైడ్రా ను అభినందిస్తూ త్వరితగతిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు... ఈ ప్రాంతంలో అత్యధికంగా అపార్ట్మెంట్లు వెలిశాయని రాబోయే రోజుల్లో జనాభా విస్తృతంగా పెరిగే అవకాశం ఉందని ..అందుకు తగ్గ నీటి వనరులు కూడా ఇక్కడ అవసరం ఉందన్న ఆవశ్యకత గుర్తించి ఎస్టిపి ద్వారా వచ్చే నీరుని కూడా స్టోర్ చేసే విధంగా చూడాలని అలాగే 50 యం ఎల్ ఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటు చేయాలనీ అధికారులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, హైడ్రా మరియు హెచ్ఎండిఏ వాటర్ వర్క్స్ అధికారులు, నాయకులు నాగరాజు ,రమణ, శ్రీనివాస్, అనిల్, ప్రకాష్ ,నవీన్

గౌడ్, శివప్రసాద్, రవీందర్ రెడ్డి ఆరోగ్య రెడ్డి, ఫార్మ శ్రీను, రాము, మహిళా నాయకులు లలిత ,సావిత్రి ప్రజలు పాల్గొన్నారు...

ఐటీ కారిడార్‌లో వర్షాకాల సన్నద్ధత, ట్రాఫిక్ నిర్వహణపై సమన్వయ సమావేశం

-సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు -- SCSC
-ఐటీ సంస్థల ప్రతినిధుల భాగస్వామ్యంలి

(జూన్ - 19- హంస కలంవార్త)

వర్షాకాలంలో ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని సమర్థవంతంగా నిర్వహించడం, అలాగే అత్యవసర పరిస్థితులకు వేగవంతమైన స్పందన అందించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (SCSC), మరియు వివిధ ఐటీ సంస్థల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ లిడా. ఎం. రమేశ్ IPS, జవీజ కమిషనర్ లిలిడా. సృజన IAS*, అసిస్టెంట్ జవీజ కమిషనర్. వేణుగోపాల్ రెడ్డి, సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్. హనుమంత్ రావు, అడిషనల్ డీసీపీ ట్రాఫిక్.నరేందర్ , ACP. చంద్రశేఖర్ రెడ్డి, SCSC CEO. నావెద్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆకస్మిక భారీ వర్షాల సమయంలో తలెత్తే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, పౌర మరియు ట్రాఫిక్ అత్యవసర పరిస్థితులపై తక్షణ స్పందన అందించేందుకు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో లిసైబరాబాద్ కన్వర్జెన్స్ సెంటర్ (CCC)లి ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే నీరు నిలిచిపోయే ప్రాంతాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఐటీ కారిడార్ పరిధిలో రహదారులపై నిలిచిపోయే వాహనాలు, చెట్లు లేదా ఇతర అవరోధాలను తక్షణమే తొలగించేందుకు లిటోయింగ్ క్రేన్లు, వాటర్ పంపులు

మరియు ప్రత్యేక క్విక్ రెస్పాన్స్ పెట్రోలింగ్ బృందాలనులి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఐటీ కారిడార్‌లో పనిచేస్తున్న సుమారు లి10 లక్షల మంది ఐటీ ఉద్యోగులులి ఆకస్మిక వర్షాల సమయంలో ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ఉండేందుకు సంస్థలు మరియు ఉద్యోగులకు క్రింది సూచనలు జారీ చేశారు: విడతల వారీగా లాగౌట్స్ (Staggered Logouts) భారీ వర్షాల హెచ్చరికలు ఉన్న సమయంలో రోడ్లపై ఒక్కసారిగా ట్రాఫిక్ ఒత్తిడి పెరగకుండా నివారించేందుకు, ఐటీ సంస్థలు ఉద్యోగులను విడతల వారీగా కార్యాలయాల నుంచి పంపించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అలాగే క్లౌడ్‌బర్స్ట్ లేదా ఆకస్మిక భారీ వర్షాల సమయంలో వర్షం తగ్గే వరకు ఉద్యోగులు కార్యాలయ ప్రాంగణాల్లోనే సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

-కార్‌పూలింగ్ మరియు ప్రజా రవాణా వినియోగం

ఐటీ కారిడార్‌కు ప్రతిరోజూ సుమారు లి1.2 లక్షల సింగిల్-ఆక్యుపెన్సీ వాహనాలు వస్తున్నట్లు గుర్తించారు . ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఉద్యోగులు కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించడం, అలాగే మెట్రో రైలు మరియు ఆర్టీసీ బస్సులను ఎక్కువగా వినియోగించేలా సంస్థలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

- వర్షపు నీటి నిర్వహణ

రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా ఉండేందుకు వాణిజ్య సముదాయాలు, ఐటీ పార్కులు మరియు కార్యాలయ సముదాయాలు తమ ప్రాంగణాల్లోని లిరెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్‌లి మరియు డ్రైనేజీ వ్యవస్థలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

-సైబరాబాద్ కోసం ప్రత్యేక యాప్:

వాతావరణ అప్‌డేట్స్ మరియు అత్యవసర అలర్ట్‌లను ప్రజలకు నేరుగా అందించేందుకు వీలుగా 'సైబరాబాద్ వెథర్ యాప్' (App) ను అభివృద్ధి చేస్తున్నాము అని తెలిపారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మరియు SCSC ట్రాఫిక్ వాలంటీర్లు లి24x7 ట్రాఫిక్ నిర్వహణ మరియు ప్రయాణికుల భద్రత కోసం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉన్నారనిలి అధికారులు తెలిపారు. ప్రయాణికులు రియల్‌టైమ్ ట్రాఫిక్ సమాచారాన్ని తెలుసుకోవడానికి *Traffic Pulse* యాప్‌తో పాటు లిసైబరాబాద్ ట్రాఫిక్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లనులి అనుసరించి, వాటి ఆధారంగా తమ ప్రయాణాలను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని కోరారు.

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనపై ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రిలో అవగాహన సదస్సు

(జూన్ - 19- హంస కలంవార్త)

భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకంపై ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. .ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు, ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహిం చేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ద్వారా యువతకు, ఉద్యోగార్థులకు మరియు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వడ్డేపల్లి

రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో

యూనివర్సిటీ విద్యార్థులను ఉన్నత ఆశయం వైపు నడిపివ్వాలి

(జూన్ - 19- హంస కలంవార్త)

కూకట్ పల్లి జె ఎన్ టి యు విశ్వవిద్యాలయంలో నూతనంగా నియమితులైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజయలక్ష్మి, రెక్టార్ దామోదరం లను మేరా యువభారత సభ్యులు కుమార్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో చదువుకునే విద్యార్థులను ఉన్నత ఆశ్రయం వైపు నడిపించేలా కృషి చేయాలన్నారు. జేఎన్టీయూ లో ఆకతాయిలకు తావివ్వకుండా విద్యార్థుల మధ్యన గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొని విశ్వ విద్యాలయం గౌరవాన్ని కాపాడాలని రిజిస్ట్రార్ ను కోరాం అన్నారు. అలాగే విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ మెరుగైన విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, క్రీడలలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తే క్రమశిక్షణగా చదువుకునే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. విద్యార్థులకు సమాజ సేవ పట్ల అవగాహన కల్పించి సేవా గుణాన్ని పెంపొందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ డి స్కాలర్ లు రామకృష్ణ, విక్రాంత్, యువజన నాయకులు సన్నీ, జైరాం, సాయిరాం, నాగరాజు, మనీష్ తదితరులు

డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన

(జూన్ - 19- హంస కలంవార్త)

హైదర్‌నగర్ డివిజన్ శుభోదయ కాలనీలో డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు కూకట్‌పల్లి హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో ఉన్న పలు డ్రైనేజీ సమస్యలను శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ.సి. చైర్మన్ అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు స్థానిక మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం అధికారుల బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో డ్రైనేజీ లైన్ నిలిచిపోవడం, పొంగిపొర్లడం వంటి సమస్యలపై స్థానిక ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయన తక్షణమే స్పందించారు. ఈ పర్యటనలో జలమండలి (ఎ.వీ.ఐ.ఎ.డీ) మేనేజర్ ప్రకాష్ విలియమ్స్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ మరియు వారి సాంకేతిక సిబ్బందితో కలిసి మాజీ కార్పొరేటర్ కాలనీలోని ప్రతి వీధిని తిరుగుతూ సమస్యలను స్వయంగా పరిశీలించారు. డ్రైనేజీ లైన్ల పూడికతీత, లీకేజీల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ అధికారులను ఈ సందర్భంగా ఆయన చెప్పడం జరిగింది. స్పందించిన అధికారులు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమస్యలపై స్పందించి స్వయంగా పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు

నేను సైతం" సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సమీక్ష చేసిన సైబరాబాద్ సీపీ

(జూన్ - 19- హంస కలంవార్త)

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో జియో ట్యాగ్ చేయబడిన 1,37,042 "నేను సైతం" సీసీటీవీ కెమెరాల రీ-వెరిఫికేషన్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్రతో కలిసి ఈరోజు సైబరాబాద్ సీపీ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న సీసీటీవీ కెమెరాల ప్రస్తుత స్థితి, పనితీరు, నిర్వహణ, జియో ట్యాగింగ్ మరియు రీ-వెరిఫికేషన్ ప్రక్రియపై సీపీ సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని "నేను సైతం" సీసీటీవీ కెమెరాల వివరాలను పరిశీలించారు. శేరిలింగంపల్లి జోన్‌లో 42,475, కూకట్‌పల్లి జోన్‌లో 53,424, కుత్బుల్లాపూర్ జోన్‌లో 41,143 సీసీటీవీ కెమెరాలు ఉండగా, కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,37,042 "నేను సైతం" సీసీటీవీ కెమెరాలు ఉన్నట్లు వెల్లడించారు. సీసీటీవీ కెమెరాలు నేరాల నివారణ, నేరస్థుల గుర్తింపు, దర్యాప్తు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నందున ప్రతి కెమెరా సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న "నేను సైతం" సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, రీ-వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని "నేను సైతం" సీసీ కెమెరాలను జియో ట్యాగ్ చేసి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, అపార్ట్‌మెంట్ సంఘాలు, విద్యాసంస్థలు "నేను సైతం" కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, తమ ఇళ్లు, దుకాణాల వద్ద రోడ్డు వైపు కనిపించేలా ఒకటి లేదా రెండు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ూనూలు, SI\T "నేను సైతం" సీసీటీవీ కెమెరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ స్పెషల్ బ్రాంచ్ సుధీంద్ర, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహులు, కమిషనరేట్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

-నీట్ రీ-ఎగ్జామ్ అభ్యర్థులకు టీజీఎస్ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం

-సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి తగినన్ని బస్సుల ఏర్పాటు

-సంస్థ వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి

(జూన్ - 19- హంస కలంవార్త)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఆదేశాల మేరకు, ఈ నెల 21వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించబోయే నీట్ (NEET) రీ-ఎగ్జామ్‌కు హాజరయ్యే అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి స్పష్టం చేశారు. ˇరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి, తమ ఇళ్ల నుండి పరీక్షా కేంద్రాల వరకు, తిరిగి ఇంటికి చేరుకోవడానికి ఉచితంగా రాకపోకలు సాగించవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక ఉచిత ప్రయాణ సదుపాయం సంస్థకు చెందిన ఏసీ సర్వీసులు మినహాయించి అన్ని బస్సులలో అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. ఈ పరీక్షకు దాదాపు 73 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్న నేపథ్యంలో, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల మార్గాలలో తగినన్ని బస్సులను నడిపేందుకు ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 21 వ తేది మొదటి సర్వీసు నుంచి అర్ధరాత్రి (00.00) వరకు ఈ సదుపాయాన్ని అభ్యర్థులు వినియోగించుకోవచ్చని, ఏదైనా ఆటంకాలు ఎదురైనట్లయితే, టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నెంబర్లు 040-2345 0033, 6815 3333 లలో సంప్రదించవచ్చంటూ ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షకు సకాలంలో చేరుకోవడానికి అభ్యర్థులు ప్లాన్ చేసుకోవాలని సూచిస్తూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరికీ సంస్థ తరఫున వీసీ అండ్ ఎండీ నాగిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

(జూన్ - 19- హంస కలంవార్త)

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హేమ దుర్గా భవన్ లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షతన ఏ బ్లాక్ ఉబి అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి, తూము వేణు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. నంతరం మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, చీఖx నాయకులు, మైనారిటీ నాయకులు, రాజ సెల్ నాయకులు, దీజ సెల్ నాయకులు, సేవాదళ్ నాయకులు, సోషల్ మీడియా,కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేసారు. రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ నాయకులు ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

-రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

-200 కేజీల భారీ కేక్ ని చిన్నారులతో కలిసి కట్ చేసిన జగ్గారెడ్డి

(జూన్ - 19- హంస కలంవార్త)

బీజేపీ నేతలకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సవాల్ జగ్గారెడ్డి కామెంట్స్ బి హెచ్ ఈ ఎల్, బి డి ఎల్, ఓ డి ఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ లాంటి కేంద్ర సంస్థలు సంగారెడ్డి జిల్లాకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది బీజేపీ మాత్రం ఉన్న కేంద్ర రంగ సంస్థలని ప్రయివేటీకరణ చేస్తుంది బీజేపీ నేతలు నెహ్రూ పాలనని బ్రేక్ చేశామని సంబరాలు చేస్తున్నారు రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఎం చేశారో నేను చెబుతా మరి 12 ఏళ్ల ప్రధాని మోడీ పాలనలో ఏం చేశారో సమాధానం చెబుతారా ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రధాని మోడీ యువతకి 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారు బిజేపీ నేతలు దేవుళ్లపైనే కుట్రలు చేస్తున్నారా..? ఇతర పార్టీలకు దేవుళ్ళతో సంబంధాన్ని వీడదీశారు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా చిన్నారులకు 350 మంది సైకిళ్లు పంపిణీ చేశాం రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఉమ్మడి రాష్ట్ర ప్రజలతో పాటు, దేశ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహణ

(జూన్ - 19- హంస కలంవార్త)

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం వహించారు.

-ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ గారని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం దేశ నిర్మాణంలో అందించిన సేవలు చిరస్మరణీయమని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దూరదృష్టి భారతదేశాన్ని సమాచార సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపిందని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, దేశ ఐక్యత, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి నేరుగా ప్రజల మధ్యకు వెళ్లే నాయకత్వం ఆయనదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు రాహుల్ గాంధీ ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్ , నాయకులు వీరేందర్ గౌడ్,రవీందర్ రెడ్డి,మన్నేపల్లి సాంబశివ రావు,పట్వారీ శశిధర్,రాములు గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,గిరి బాబు,శేఖర్ ముదిరాజ్,భాష్పక యాదగిరి,విజయ్ భాస్కర్ రెడ్డి,యలమంచి ఉదయ్ కిరణ్, యాదయ్య, హరి కిషన్,జంగం గౌడ్, ప్రభాకర్, మెహమూద్, మునాఫ్ ఖాన్,శ్రీహరి గౌడ్, గఫర్, జావేద్, భరత్, సతీష్, జయ సాయి, రాజు,లక్ష్మణ్, శివ గౌడ్, శ్రీనాథ ,శ్రీకాంత్ గౌడ్,రవి కుమార్ గౌడ్, హనుమంతు, తిరుపతి, వెంకట్ రెడ్డి, అలీ, నర్సింగ్ రావు,ఇస్మాయిల్,బాలరాజ్ ముదిరాజ్,

సాయి కిషోర్,ముజీబ్, శివ, శంకర్,విజయ్ భాస్కర్ రెడ్డి,దస్తగిరి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్ గౌడ్, చంద్రమౌళి ,కోటేష్, బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి,లక్ష్మి,అనిత,పర్వీన్, జయ, నాజియా డివిజన్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, డిసిసి నాయకులు,సేవాదళ్ నాయకులు మహిళలు, యువకులు పాల్గొన్నారు . "140 కోట్ల భారతీయుల నమ్మకం, సమైక్య భారత స్వాప్నికుడు, ప్రజాస్వామ్య పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు'' అని నాయకులు ఆకాంక్షించారు.

ఖమ్మం జిల్లాలో, మైనింగ్ తవ్వకాలు''

-అక్రమమా"సక్రమమా"

(జూన్ - 19- హంస కలంవార్త)

గిరిజనేతరులకు అనుమతులా అనుమతికి మించి క్యూబిక్ మీటర్ల లోతు మట్టి తవ్వకాలా ఆ మూడు శాఖలకు ముడుపులు ఇచ్చారా పర్యావరణ విధ్వంసం కాదా పంట నష్టపోతున్న రైతులు కలక్టర్ కు మోర పెట్టనున్నారా ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని కరుణగిరి గ్రామ శివారులో జరుగుతున్న మైనింగ్ తవ్వకాలు అక్రమమా సక్రమమా అనేది ప్రస్తుతం నియోజకవర్గ ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ గిరిజనేతర్లకు అనుమతులు ఎవరు ఎలా ఇచ్చారు ఆ డీల్ వెనుక నోట్ల కట్టలు దాగి ఉన్నాయా అనే గుస గుసలు వినవస్తున్నాయి.ఇచ్చిన అనుమతులకు మించి లోతులో క్యూబిక్ మీటర్ల లోతు తవ్వుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలుస్తోంది.ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన రెవిన్యూ, ఫారెస్టు, రిజర్వ్ ఫారెస్ట్,మైనింగ్ శాఖ అధికారులు కనుచూపు మేరలో లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.దీని వెనుక ముచ్చటగా మూడు శాఖలాధికారులు ముడుపులు తీసుకుని ఉన్నారా లేక కొందరి బడా బకాసురులు ఒత్తిడికి కిమ్మనకుండా ఉంటున్నారా అనేది సందేహంగా ఉంది. ఎన్ని క్యూబిక్ మీటర్లు తవ్వడానికి ఎవరు పేరుమీద అనుమతులు ఇచ్చారు' ఎవరు ఇచ్చారు లేక గుట్ట గుటకాయస్వాహా నా అనే ప్రశ్న ప్రజలలో లేక పోలేదు.మరో వైపు చూస్తే ఈ క్రషర్ గ్రానైట్ తవ్వకాల వల్ల చుట్టుపక్కల గ్రామాలలో దుమ్ము,ధూళి తో వాయు కాలుష్యం ఏర్పడి ప్రజలకు శ్వాస కోశ సంబంధిత వ్యాధులు వస్తున్న దుస్థితి అగుపిస్తుంది. రైతులు సాగు చేస్తున్న వరి,పొగాకు,పత్తి, మిరప మరియు మామిడి తోటలు ధ్వంసం అయి పూసిన పూత రాలి పోతున్న దుస్థితి,కొంత భాగం కాత లేక రైతుల ఆందోళన చెందుతున్నారు.ఈ విషయమై జిల్లా కలక్టర్ కు తమ మోర చెప్పుకోవడానికి , విశ్వసనీయ సమాచారం తెలుస్తోంది అక్రమ తవ్వకాలు క్రషర్ మైనింగ్ వల్ల

చుట్టుపక్కల గ్రామాలు 100 నుంచి 150 ఎకరాల భూసారం దెబ్బతిని జల వనరులు సైతం అడుగంటటం జరుగుతుంది. రైతుల పంటలు దిగుబడులేక అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారు. ప్రజలకు, రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు, పాలకులు ఇప్పటికైనా స్పందించాలని ప్రజా సంఘాలు ఘోషిస్తున్నాయి.ఇకపోతే సంబంధిత రెవెన్యూ, ఫారెస్ట్, రిజ్వర్ ఫారెస్ట్, గ్రామపంచాయతీ కార్యదర్శులు రైతులు పక్షమా' అక్రమ మైనింగ్ పక్షమా తెలుసుకోవాల్సి ఉంది.మొత్తంగా చూస్తే ఇదంతా పర్యావరణ విధ్వంసం కాదా.

బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నూనె, గ్యాస్ లేకుండా ఆరోగ్యకరమైన వంటల పోటీలు మహిళలను అభినందించిన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావులి

(జూన్ - 19- హంస కలంవార్త)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి విజయ భవాని అధ్యక్షతన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన (సుశాసన్), వికసిత్ భారత్ మరియు జన కళ్యాణ్ కార్యక్రమాలలో భాగంగా రోజు 19వ తేదీన మేడ్చల్ జిల్లాలోని మోతీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో వినూత్నమైన వంటల పోటీలు నిర్వహించారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్య పరిరక్షణ, సహజమైన ఆహారపు అలవాట్ల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నూనె మరియు గ్యాస్ వినియోగం లేకుండా ఆరోగ్యకరమైన వంటలు తయారు చేసే విధంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పా రెడ్డి , రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ మహిళల ప్రతిభ, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మహిళలు కుటుంబ ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆరోగ్యకరమైన వంట విధానాలపై అవగాహన పెంచడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. మహిళా సాధికారతకు దోహదపడే ఇలాంటి కార్యక్రమాలను మరింతగా ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో కూడా నిర్వహించాలని సూచించారు. అనంతరం పోటీలలో విజేతలకు గ్యాస్ వినియోగం లేకుండా వంట చేసుకునేందుకు ఉపయోగపడే

ఎలక్ట్రిక్ కుక్కర్లు, రైస్ కుక్కర్లు, కెటిల్స్ తదితర బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ శ్రీకర్ రావు, మోతి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి, మోతి నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు శోభారాజన్, నాగరాజు, సద్గుణ రెడ్డి, అంజిరెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దేశానికి రాహుల్ గాంధీ వంటి ధైర్యవంతమైన నాయకత్వం అవసరం

-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

(జూన్ - 19- హంస కలంవార్త)

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడే నాయకత్వం నేడు అత్యంత అవసరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొం టోందని పేర్కొన్నారు.నోట్ల రద్దు, జీఎస్టీ, రూపాయి విలువ పతనం, పెట్రోల్ ధరల పెరుగుదల వంటి ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై రాహుల్ గాంధీ నిరంతరం ప్రజల తరఫున స్వరం వినిపిస్తున్నారని అన్నారు.భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని ఏర్పరచుకుని వారి విశ్వాసాన్ని సంపాదించారని తెలిపారు.దేశ యువత న్యాయం,సమాన అవకాశాలు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఆయన వైపు ఆశతో చూస్తోందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థ నేడు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేసిన ఎంపీ, రాజ్యసభ నామినేషన్ల వ్యవహారంలో పారదర్శకత లోపించిందని విమర్శించారు. పార్లమెంట్‌లో జాతీయ భద్రత,విదేశాంగ విధానాలకు సంబంది, ంచిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు.దేశ గౌరవం,ప్రజాస్వామ్య విలువలు మరియు రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేసిన గడ్డం వంశీకృష్ణ,

'ప్రజాస్వామ్యం కోసం, న్యాయం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది"అని అన్నారు.

పేదరికం నుంచి పీహెచ్‌డీ వరకూ

- డాక్టరేట్..శేఖర్ సక్సెస్ స్టోరీ...
-పేద కుటుంబం...డాక్టరేట్ విజయగాథ..
- కూలి కుటుంబం నుంచి డాక్టరేట్ వరకు..
-ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధన పూర్తి..
-పట్టుదలతో సాధించిన విద్యా విజయం..
-వినియోగదారుల ఆర్థిక విధానాలపై అధ్యయనం..
-గ్రామ యువతకు ప్రేరణగా నిలిచిన కథ..
-సారంగపల్లిలో ఆనంద వాతావరణం..

హంస కలం వార్త జూన్ 19 మంచిర్యాల జిల్లా ప్రతినిధి లింగంపల్లి మహేష్

సాధారణ కుటుంబంలో పుట్టి, అసాధారణ లక్ష్యాలను సాధించడం చాలా అరుదు. కానీ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ రామగిరి శేఖర్ ఆ అరుదైన కోవకు చెందిన యువకుడిగా నిలిచారు. రైతు కూలి కుటుంబ నేపథ్యం, ఆర్థిక ఇబ్బందులు, పరిమిత వనరులు ఉన్నప్పటికీ, విద్యనే జీవిత లక్ష్యంగా చేసుకుని నిరంతర శ్రమతో ముందుకు సాగిన ఆయన, ఇప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ (పీహెచ్‌డీ) సాధించి గ్రామానికే కాకుండా జిల్లా మొత్తానికి గర్వకారణంగా మారారు. చిన్ననాటి నుంచి ఎదురైన కష్టాలు ఆయనను వెనక్కి నెట్టలేదు. ప్రతి అడ్డంకిని అవకాశంగా మార్చుకుని, చదువులో ముందడుగు వేస్తూ, పట్టుదలతో తన లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రయాణించారు. సమాజంలో మార్పు రావాలంటే విద్యే ప్రధాన ఆయుధమని నమ్మిన ఆయన, అదే దిశగా తన జీవనాన్ని మలుచుకున్నారు.

-పేద రైతు కూలి కుటుంబం నుంచి డాక్టరేట్ వరకు సాగిన స్ఫూర్తిదాయక జీవన ప్రయాణం..

సారంగపల్లి గ్రామానికి చెందిన రామగిరి లింగయ్య, రత్న దంపతుల కుమారుడైన డాక్టర్ రామగిరి శేఖర్ చిన్న వయసులోనే ఆర్థిక కష్టాలను అనుభవించారు. పాఠశాల దశ నుంచే కుటుంబ బాధ్యతల మధ్య చదువును కొనసాగించడం ఆయనకు సులభం కాలేదు. అయినప్పటికీ చదువుపై ఉన్న మమకారం, లక్ష్యసాధనపై ఉన్న పట్టుదల ఆయనను ముందుకు నడిపించింది. పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు

ప్రతి దశలో కష్టాలు ఎదురైనా, చదువును ఆపకుండా కొనసాగించడం ఆయన ప్రత్యేకత. అనేక సందర్భాల్లో పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, తన లక్ష్యాన్ని వదలకుండా కృషి చేయడం ఆయన జీవితాన్ని ప్రత్యేకంగా నిలిపింది.

-ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వ్యాపార నిర్వహణ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి..

డాక్టర్ రామగిరి శేఖర్ తన ఉన్నత విద్య ప్రయాణాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొనసాగించారు. వ్యాపార నిర్వహణ విభాగంలో ప్రొఫెసర్ మార్గదర్శకత్వంలో ఆయన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. అకాడమిక్ రంగంలో క్రమశిక్షణ, పరిశోధన పట్ల నిబద్ధత, లోతైన అధ్యయనం ఆయన విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఆయన పరిశోధన కేవలం డిగ్రీ కోసం కాకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండేలా రూపొందించడం విశేషం.

-హైదరాబాద్ ఎలక్ట్రానిక్ రిటైల్ రంగంలో వినియోగదారుల ఆర్థిక విధానాలపై లోతైన పరిశోధన..

తన పీహెచ్‌డీ పరిశోధనలో భాగంగా డాక్టర్ శేఖర్ హైదరాబాద్ నగరంలోని ఎలక్ట్రానిక్ రిటైల్ రంగాన్ని అధ్యయనం చేశారు. వినియోగదారుల దీర్ఘకాలిక వస్తువుల కొనుగోలు విధానాల్లో ఆర్థిక అంశాలు ఎలా ప్రభావం చూపుతున్నాయి అనే విషయంపై ఆయన లోతైన విశ్లేషణ చేశారు. ఈ పరిశోధన ఆధునిక మార్కెట్ పరిస్థితులు, వినియోగదారుల ప్రవర్తన, ఫైనాన్స్ సౌకర్యాల ప్రభావం వంటి అంశాలను శాస్త్రీయంగా అర్థం చేసుకునేలా చేసింది. అకాడమిక్

వర్గాల్లో ఈ పరిశోధనకు మంచి గుర్తింపు లభించింది.

-డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సాగిన జీవన ప్రస్థానం..

సమానత్వం, విద్యా హక్కుల కోసం పోరాడిన డా. బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని డాక్టర్ శేఖర్ తన జీవితాన్ని నిర్మించుకున్నారు. కష్టాల మధ్య కూడా చదువును ఆపకుండా కొనసాగించడం ద్వారా ఆయన యువతకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. పరిస్థితులు ఎలా ఉన్నా పట్టుదల ఉంటే విజయం తప్పకుండా సాధ్యమే" అనే నమ్మకాన్ని ఆయన తన జీవితంతో నిరూపించారు. డాక్టర్ రామగిరి శేఖర్ సాధించిన ఈ విజయంతో సారంగపల్లి గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. గ్రామం మొత్తం ఆయనపై గర్వం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా మంచిర్యాల జిల్లా, మందమర్రి మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు, చిన్ననాటి స్నేహితులు, బంధువులు, అలాగే ఆయన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆయన విజయంపై గర్వపడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడే స్వభావం ఉన్న శేఖర్ నేడు ఈ స్థాయికి చేరడం మా అందరికీ గర్వకారణం అని వారు భావోద్వేగంతో అభినందనలు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి అసాధారణ శిఖరాలను అధిరోహించిన డాక్టర్ రామగిరి శేఖర్ జీవితం, కష్టపడితే ఏ లక్ష్యమైనా సాధ్యమే అనే సత్యాన్ని మరోసారి బలంగా నిరూపించింది..

మహిళల భద్రతకు భరోసా కేంద్రం

-ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పోలీస్ స్టేషన్
-కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,
ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్
-ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్ర నిర్మాణానికి స్థల పరిశీలన

(జూన్ - 19- హంస కలంవార్త)

జిల్లా కేంద్ర పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత పటిష్టం చేయడంతో పాటు మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన సేవలను విస్తరించే లక్ష్యంతో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శుక్రవారం సంయుక్తంగా పరిశీలించారు. ప్రతిపాదిత స్థలంలోని భౌగోళిక పరిస్థితులు, రహదారి అనుసంధానం, భూమి విస్తీర్ణం, ప్రజలకు అందుబాటు వంటి అంశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం నిర్మాణానికి అవసరమైన భూమి విస్తీర్ణంపై అధికారులతో చర్చించిన కలెక్టర్, స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సర్వే నంబర్లు, ప్రభుత్వ యాజమాన్య హక్కులు, మొత్తం భూమి విస్తీర్ణం, హద్దులు, సరిహద్దుల వివరాలను త్వరితగతిన అందించాలని సూచించారు. అలాగే నిర్మాణాలకు అవసరమైన మేర ప్రభుత్వ భూమిని గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలో వాహనాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ అధికమవుతున్న నేపథ్యంలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని పేర్కొన్నారు. రహదారి భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ పోలీస్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఇక భరోసా కేంద్రం ఏర్పాటు ద్వారా మహిళలు, చిన్నారులు, లైంగిక వేధింపులు, గృహహింస వంటి సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులకు ఒకేచోట సమగ్ర సహాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి. కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, పోలీసు సహకారం వంటి సేవలను సమన్వయంతో అందించేలా కేంద్రం పనిచేయనుందని అధికారులు వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు తగినంత స్థలం

కేటాయించాలని, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అనుకూలమైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులకు అవసరమైన ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజా భద్రత, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, భరోసా కేంద్రం ఏర్పాటు ద్వారా పోలీసు సేవలు మరింత ప్రజలకు చేరువ కానున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర ,రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు , నాగర్ కర్నూల్ ఆర్ డి ఓ సురేష్ బాబు, తహసిల్దార్ తబితా రాణి, రెవిన్యూ శాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై సీఈఓ వీడియో కాన్ఫరెన్స్

-కలెక్టర్ రాజర్షి షా

(జూన్ - 19- హంస కలంవార్త)

2026 ఓటర్ల జాబితా సవరణ అత్యంత పకడ్బందీగా నిర్వాహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు,ఎన్నికల అధికారులకు -2026'ఓటర్ల జాబితా సవరణపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జిల్లా నివేదికను వివరిస్తూ, జిల్లాలో ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియకు సంబంధించి బీఎల్ఓ, బీఎల్ఏల శిక్షణ, కిట్ల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని వివరించారు. ఎన్యుమరేషన్ ఫారాలను ఇప్పటికే అందించామని, ఈ నెల 23 నాటికి అవి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఓటర్లలో అవగాహన కోసం జిల్లా,మండల కేంద్రాల్లో హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు .క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఏఈ ఆర్ఓలు, ఈఆర్ఓలు,డిప్యూటీ డీఈఓలతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇంకా మ్యాపింగ్ కాని ఓటర్లను గుర్తించి,మార్పులు-చేర్పులు చేపట్టాలని బీఎల్ఓలను ఆదేశించినట్లు చెప్పారు. ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని, ఈ ప్రక్రియలో సహాయం కోసం ఎలాంటి రాజకీయ అనుబంధం లేని స్థానిక వాలంటీర్లను మాత్రమే ఎంపిక చేశామని ఆయన స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు

కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రూ, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్, యూసుఫ్ నగర్‌లోని ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి

(జూన్ - 19- హంస కలంవార్త)

నిర్వహణ మరియు సర్వే నెం. 18లో ఉర్దూ మెడికల్ స్కూల్ ఏర్పాటు అంశాలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ ..స్థానిక ప్రతినిధుల బృందం మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ యూసఫ్ నగర్ స్మశాన వాటికను అల్లాపూర్ డివిజన్ వారికే కేటాయించాలని... అలాగే సరైన సౌకర్యాలు, రక్షణ కల్పించాలని, ఉర్దూ మెడికల్ స్కూల్ ద్వారా వైద్య, విద్యా సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అజారుద్దీన్ సమస్యలను పరిశీలించి, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావులి

(జూన్ - 19- హంస కలంవార్త)

వివేకానంద నగర్ కాలనీలో నిర్వహించిన సమీప బంధువు వివాహ వేడుకకు విచ్చేసిన భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడు ని రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై కొద్దిసేపు ఆత్మీయంగా చర్చించారు. దేశ సేవలో వెంకయ్య నాయుడు అందించిన విశిష్ట సేవలను, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు కొనియాడారు. ప్రజా జీవితంలో ఆయన చూపిన మార్గదర్శకత్వం, విలువలతో కూడిన రాజకీయ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన శుభసందర్భంగా

(జూన్ - 19- హంస కలంవార్త)

ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, సిహెచ్.భాస్కర్, షౌకత్ ఆలీ మున్నా, రాందాస్ గౌడ్, మల్లేష్, అరుణ, యాదగిరి, రవీందర్, మహేష్, ఖలీమ్, నాగరాజు, వెంకటేష్, కటిక రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జోహర్ సింగ్, తన తప్పు తెలుసుకుని క్షమించమని మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కోరడం జరిగింది



(జూన్ - 19- హంస కలంవార్త)

ఎల్లమ్మబండ పి జె ఆర్ నగర్ కాలనీ పరిధిలోని గురు గోవింద్ సింగ్ కాలనీకి చెందిన జోహర్ సింగ్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలవడం జరిగింది. ఈ నెల మూడవ తేదీన జరిగిన గొడవ విషయంలో జోహర్ సింగ్ తన తప్పు తెలుసుకుని కార్పొరేటర్ కి మరియు వారి కుమారుడు దొడ్ల రామకృష్ణ గౌడ్ కి క్షమాపణలు చెప్పడం జరిగింది. వెంకటేష్ గౌడ్ పెద్ద మనసు చేసుకొని జోహర్ సింగ్ ను దగ్గరకు తీసుకుని, తప్పులు మానవ సహజం అని.. డివిజన్ నా కుటుంబం లాంటిది అని.. ఇకపై ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని జోహర్ సింగ్ తో వెంకటేష్ గౌడ్ అన్నారు.

క్రీడలు

ముందుగానే ఐపీఎల్ పండుగ!

– వేసవి తాపం తగ్గించే యోచనలో బీసీసీఐ

ఇటీవల వేసవి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం మ్యాచ్‌ల్లో ఉష్ణతాపం ఎదుర్కొనేందుకు ఆటగాళ్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 45-50 డిగ్రీలను తాకుతుండగా.. రాత్రి వేళ్ల విపరీత ఉక్కపోతతో మైదానంలో ఊపిరి సలపలేని పరిస్థితులు చూస్తున్నాం. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ క్రికెటర్లు ఈ వాతావరణంలో ఆడేందుకు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వేసవి తాపం నుంచి క్రికెటర్లతో పాటు అభిమానులను తప్పించేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్‌ను కాస్త ముందుగానే మొదలుపెట్టేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆలోచన చేస్తోంది. బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా ఈ విషయాన్ని వెల్లడించారు. సాధారణంగా ఐపీఎల్ సీజన్ మార్చి ఆఖర్లో మొదలై.. మే ఆఖర్లో లేదా జూన్ ఆరంభంలో ముగుస్తుంది. 2026 ఐపీఎల్ మార్చి 28న ఆరంభమై, మే 31న ముగిసింది. 2027 ఐపీఎల్‌ను మార్చి 10 నుంచి మే 15 లోపు ముగించాలని బీసీసీఐ ఆలోచన చేస్తోంది. 'అభిమానులు, ఆటగాళ్ల నుంచి అధిగ ఉష్ణోగ్రతలపై ఫిర్యాదులు అందాయి. అసాధారణ ఉష్ణోగ్రతలను తట్టుకుని అన్ని దేశాల క్రికెటర్లు ఆడలేరు. మే 15 తర్వాత ఉండే అధిక వేడితో పాటు ముందస్తు వర్షాలను గమనంలో ఉంచుకుని వచ్చే సీజన్ షెడ్యూల్‌ను ముందుకు జరపాలని అనుకుంటున్నాం. బీసీసీఐ, ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌లో వచ్చే సీజన్‌ను ముందుగా మొదలుపెట్టే అంశంపై చర్చ నడుస్తోంది. దీనిపై ఇప్పటికే జనరల్ మేనేజర్‌కు సూచనలు జారీ చేశాం. మార్చి 10 నుంచి మే 15 లోపు ఐపీఎల్ సీజన్‌ను జరిపించేలా షెడ్యూల్ చేయాలని చెప్పాం. అప్పుడు అధిక ఉష్ణోగ్రతలతో పాటు ప్లే ఆఫ్స్, ఫైనల్‌కు వర్షం ప్రభావం సైతం ఉండదు. 2027 ఐపీఎల్ 20వ సీజన్, అందుకు తగినట్టుగానే భారీగా ఏర్పాట్లు ఉంటాయి. ప్రస్తుతం మా లక్ష్యం ఐపీఎల్ సీజన్‌ను ముందుకు జరపటమే' అని సైకియా అన్నారు. 94 కాదు 74 మ్యాచ్‌లే 2022లో ఐపీఎల్ జట్లు పదికి చేరిన తర్వాత నుంచి సీజన్లో 74 మ్యాచులు జరుగుతున్నాయి. లీగ్ దశలో ప్రతి జట్టు ఓ గ్రూప్ జట్లతో రెండు సార్లు, మరో గ్రూప్ జట్లతో ఓసారి ఆడుతున్నాయి. కానీ ఐపీఎల్ సంప్రదాయ డబుల్ రౌండ్ రాబిన్ ప్రకారం సీజన్‌లో 94 మ్యాచ్‌లు జరగాలి. మ్యాచ్‌ల సంఖ్య పెంపుపై గతంలో ఫ్రాంఛైజీలకు బోర్డు హామీ ఇచ్చినా.. ప్రస్తుత ఇంటర్నేషనల్ సీజన్ దృష్ట్యా ఐపీఎల్‌కు రెండు నెలల కంటే ఎక్కువ సమయం లభించటం కష్టమని సైకియా అన్నారు. 'ప్రస్తుత పరిస్థితుల్లో 94 మ్యాచ్‌ల నిర్వహణ సాధ్యం కాదు. ఇతర దేశాలు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడాలి, ఇతర దేశాల క్రికెటర్లు ఐపీఎల్‌లో ఆడాలి. భవిష్యత్‌లో 94 మ్యాచ్‌లపై ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియదు. కానీ ఇప్పుడైతే 74 మ్యాచ్‌లతోనే కొనసాగుతామని' సైకియా అన్నారు. ఐపీఎల్ సీజన్‌ను కాస్త ముందుగా మొదలుపెట్టేందుకు దేశవాళీ సీజన్‌ను త్వరగా ముగించేందుకు బోర్డు సన్నాహాలు చేస్తోంది. 2026-27 దేశవాళీ సీజన్ ఆగస్టులో ఆరంభం కానుండగా.. వచ్చే ఏడాది మార్చి 3న రంజీ ఫైనల్‌తో ముగియనుంది.

అమ్మా నాన్నసమేత సూర్యవంశీ

– ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్‌కు వైభవ్ తల్లిదండ్రులు

15 ఏండ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ..ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనకు అమ్మానాన్నలతో కలిసి వెళ్లనున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో అమోఘంగా రాణించిన వైభవ్ సూర్యవంశీ తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. సీనియర్ జట్టులో వైభవ్ సూర్యవంశీకి ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అతడితో పాటు తల్లిదండ్రులు సైతం ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్తారని, ఆ ఖర్చులను బోర్డు భరిస్తుందని బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా తెలిపారు. 'జాతీయ జట్టులో 15 ఏండ్ల కుర్రాడిని చూడటం అరుదు. ఎన్నో దశాబ్దాల తర్వాత వైభవ్ సూర్యవంశీ వంటి ఆటగాడు జట్టులోకి వచ్చాడు. గతంలో సచిన్ టెండూల్కర్ ఈ వయసులో జట్టులో ఆడాడు. జట్టులో ఇతర క్రికెటర్లు, సహాయక సిబ్బంది అందరూ సీనియర్లే. సహజంగానే వైభవ్ సూర్యవంశీకి కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అందుకే, అతడికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు వైభవ్ తల్లిదండ్రులను సైతం విదేశీ పర్యటనకు అనుమతించామని' సైకియా వెల్లడించారు. ప్రస్తుతం ఏ జట్ల ముక్కోణపు వన్డే సిరీస్‌లో ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ.. శ్రీలంక-ఏతో మ్యాచ్‌లో వాగ్వివాదానికి దిగిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో బీసీసీఐ కల్పించుకోదని, ఏమైనా ఉంటే మ్యాచ్ రిఫరీ, అంపైర్లు చూసుకుంటారని సైకియా అన్నారు.

అతడు మరో నాలుగేండ్లు ఆడుతాడు

– తేల్చి చెప్పిన ఆర్సీబీ సీఈవో రాజేష్ మీనన్

ఐపీఎల్ చరిత్రలో విరాట్ కోహ్లీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుది విడదీయరాని బంధం. 2008 లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి నేటి వరకు ఒకే ఫ్రాంచైజీ తరఫున 19 సీజన్లలో ఆడిన ఏకైక ఆటగాడిగా ఈ బ్యాటింగ్ దిగ్గజం నిలిచాడు. తాను జట్లు మారే ప్రణాళికలు లేవని, తన ఐపీఎల్ కెరీర్‌ను ఆర్‌సీబీతోనే ముగించాలనుకుంటున్నానని కోహ్లీ పలు సందర్భాల్లో స్పష్టం చేశాడు. ఆర్సీబీ అభిమానులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కలను నిజం చేస్తూ వరుసగా గత రెండు సీజన్‌లో ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవడం ద్వారా ఆర్‌సీబీ తమ టైటిల్ కరువును తీర్చుకుంది. ఈ క్రమంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐపీఎల్ భవిష్యత్తుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సీఈఓ రాజేశ్ మీనన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కోహ్లీ మరో 3 నుంచి 4 ఏళ్ల పాటు ఐపీఎల్‌లో ఆర్‌సీబీ తరఫునే ఆడతారని ఆయన స్పష్టం చేశారు. రిటైర్మెంట్ తర్వాత కూడా కోహ్లీ ఫ్రాంచైజీతో కొనసాగుతారని పేర్కొన్నారు. అతను పూర్తి ఫిట్‌గా ఉన్నాడు. ఐపీఎల్ చరిత్రలో విరాట్ కోహ్లీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుది విడదీయరాని బంధం. ఆట పట్ల అతనికి ఉండే తపన ఏమాత్రం తగ్గలేదు. ఈ ఐపీఎల్ సీజన్‌లో అతనిలో కనిపించిన ఉత్సాహం చూస్తుంటే మరికొంత కాలం ఆడేందుకు ఎలాంటి సమస్యా ఉండదని ఆయన స్పష్టం చేశారు. అనుభవజ్ఞుడైన విరాట్ లాంటి బ్యాటర్ జట్టుకు ఎంతో ఉపయోగకరమన్నారు.

బిజినెస్

రూ.30,000 కోట్ల ఐపీవో



ఎప్పట్నుంచో వేచిచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు వచ్చేస్తున్నది. తమ ప్రస్తుత వాటాదారుల కోసం భారతీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు సిద్ధమైంది. ఈ మెగా ఐపీవో విలువ ఏకంగా రూ.30,000 కోట్లుగా ఉండొచ్చని అంచనా మరి. దీంతో హ్యుందాయ్ మోటర్ ఇండియా రూ.27,870 కోట్ల ఐపీవో రెండో స్థానానికి పడిపోనున్నది. త్వరలో ఎన్ఎస్ఈ పబ్లిక్ ఇష్యూ దేశీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్దది న్యూఢిల్లీ, జూన్ 18: ఎప్పట్నుంచో వేచిచూస్తున్న నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు వచ్చేస్తున్నది. తమ ప్రస్తుత వాటాదారుల కోసం భారతీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు సిద్ధమైంది. ఈ మెగా ఐపీవో విలువ ఏకంగా రూ.30,000 కోట్లుగా ఉండొచ్చని అంచనా మరి. దీంతో హ్యుందాయ్ మోటర్ ఇండియా రూ.27,870 కోట్ల ఐపీవో రెండో స్థానానికి పడిపోనున్నది. ఇక పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)తో దీన్ని తెస్తుండగా, ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ పేపర్లను క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి బుధవారమే దాఖలు చేసింది దేశీయ అతిపెద్ద స్టాక్ ఎక్సేంజ్‌గా ఉన్న ఎన్ఎస్ఈ. ప్రతిపాదిత ఐపీవో ద్వారా ఎన్ఎస్ఈ విలువను రూ.5 లక్షల కోట్లుగా లెక్కిస్తున్నారు. ఇది.. ప్రపంచంలోని అత్యంత విలువైన లిస్టెడ్ ఫైనాన్షియల్ మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇనిస్టిట్యూషన్లలో ఒకటిగా ఎన్ఎస్ఈని నిలబెడుతున్నది. మదుపర్లకు జాక్‌పాట్? ఈ ఐపీవోతో ఎన్ఎస్ఈలో ఉన్న వాటాదారులు, సంస్థాగత మదుపర్లు, ఆర్థిక సంస్థలు, పరిశ్రమ సీనియర్లకు వేలాది కోట్ల రూపాయల లాభాలు వచ్చినట్టేనన్న అభిప్రాయాలు గట్టిగా వినిపిస్తున్నాయిప్పుడు. బిలియనీర్ ఇన్వెస్టర్, డీమార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ ధమానీకి ఎన్ఎస్ఈలో 1.58 శాతం వాటా ఉన్నది. అలాగే హీరో ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ సునీల్ కాంత్ ముంజల్‌కు 1.02 శాతం వాటా, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎస్ గోపాలక్రిష్ణన్, సిద్ధార్థ్ బాలచంద్రన్‌కు 0.38 శాతం చొప్పున వాటాలున్నాయి. ప్రస్తుత అన్‌లిస్టెడ్ మార్కెట్ వాల్యుయేషన్స్ (ఒక్కో షేర్ విలువ రూ.2,050 పైనే) ప్రకారం ఈ వాటాల విలువ వరుసగా.. రూ.7,817 కోట్లు, రూ.2,040 కోట్లు, రూ.1,886 కోట్ల చొప్పున ఉండొచ్చని అంటున్నారు. మొత్తంగా ప్రస్తుత వాటాదారులకు 14.89 కోట్ల షేర్లున్నాయి. ఇందులో దాదాపు 6 శాతం ఇప్పుడు ఐపీవో ద్వారా అమ్మకానికి రానున్నది. ఎస్బీఐ కూడా 2.47 కోట్ల షేర్లను అమ్మాలని చూస్తున్నది. 5 రోజుల్లో.. రూ.25.27 లక్షల కోట్లు అప్ దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలతో మదుపర్ల సంపద భారీగా పెరుగుతున్నది. 5 రోజుల్లో రూ.25.27 లక్షల కోట్లు ఎగిసింది. గురువారం కూడా బీఎస్ఈ సెన్సెక్స్ 254.36 పాయింట్లు పెరిగింది. దీంతో గత 5 రోజుల్లో 3,577.43 పాయింట్లు లేదా 4.84 శాతం సూచీ ఎగబాకినైట్టెంది. ఈ క్రమంలోనే బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.25,27,159. 17 కోట్లు పుంజుకొని రూ.4,77,60,939. 62 కోట్లకు చేరింది. ఇక ఎన్ఎస్ఈ నిఫ్టీ గురువారం 82.30 పాయింట్లు పెరిగింది.

దేశంలో 37% వర్క్ ఏఐతోనే



ఇతర ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం ఎక్కువగా ఉందని, దేశంలో ఇప్పుడు దాదాపు 37 శాతం ప్రారంభ స్థాయి పనులను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్నదని ఓ అధ్యయనంలో తేలింది. ప్రపంచ సగటు 33 శాతంగానే ఉన్నదని కాగ్నిజెంట్, పియర్సన్ నిర్వహించిన ఓ సంయుక్త సర్వేలో స్పష్టమైంది. అమెరికా, బ్రిటన్, భారత్‌లలో కనీసం వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలకు చెందిన 750 హెచ్ఆర్ నిపుణుల అభిప్రాయాల ఆధారంగా ఈ స్టడీ జరిగింది. ఈ క్రమంలోనే మూడింటా ఒక వంతు ఎంట్రీ లెవల్ టాస్క్‌లను ఏఐనే పూర్తి చేస్తున్నట్టు హెచ్ఆర్ లీడర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో పెరిగే ఏఐ వినియోగం.. ఇతర ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగం ఎక్కువగా ఉందని, దేశంలో ఇప్పుడు దాదాపు 37 శాతం ప్రారంభ స్థాయి పనులను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్నదని ఓ అధ్యయనంలో తేలింది. ప్రపంచ సగటు 33 శాతంగానే ఉన్నదని కాగ్నిజెంట్, పియర్సన్ నిర్వహించిన ఓ సంయుక్త సర్వేలో స్పష్టమైంది. చాలామంది ఉద్యోగాలకే ఎసరు పెట్టవచ్చన్న ఆందోళనలు ఇప్పుడు నెలకొన్నాయి. అయితే వచ్చే ఐదేండ్లలో కొత్త ఎంట్రీ లెవల్ రోల్స్ కూడా ఏఐ వల్ల ఏర్పడవచ్చని 94 శాతం మంది హెచ్ఆర్‌లు చెప్తున్నారు.

టాటా ఫ్యాక్టరీకి టిఎన్‌పిసిబి షాక్

ఐఫోన్ విడిభాగాల యూనిట్‌కు నోటీసులు హోసూర్: ఆపిల్ ఐఫోన్ విడిభాగాలను తయారు చేసే ప్రముఖ దేశీయ సంస్థ టాటా ఎలక్ట్రానిక్స్ కు తమిళనాడు కాలుష్య నియంత్రణ బోర్డు (టిఎన్‌పిసిబి) గట్టి షాక్ ఇచ్చింది. తమిళనాడులోని హోసూర్‌లో ఉన్న ఈ ప్లాంట్ నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాల వల్ల సమీపంలోని వ్యవసాయ భూములు, బావుల్లోని భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయనే ఆరోపణలపై సంస్థకు హెచ్చరిక నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంపై మే 25 నాటి నోటీసుకు సరైన వివరణ ఇవ్వకుంటే ఫ్యాక్టరీని మూసివేయడంతో పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునే వ్యూహంలో భాగంగా భారతదేశంలో ఆపిల్ సరఫరా గొలుసులో తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ తర్వాత టాటా ఎలక్ట్రానిక్స్ రెండవ అతిపెద్ద భాగస్వామిగా ఉన్న తరుణంలో ఈ నోటీసులు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫ్యాక్టరీ నుంచి వస్తున్న రసాయన వ్యర్థ జలాల వల్ల తమ పంట పొలాలు, బావులు కలుషితం అవుతున్నాయంటూ స్థానిక రైతులు గత కొన్ని నెలలుగా చేసిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు డిసెంబర్ 2025 నుండి మే 2026 మధ్య కాలంలో ఐదుసార్లు ఫ్యాక్టరీని తనిఖీ చేశారు. సరైన వివరణ ఇవ్వకుంటే ఫ్యాక్టరీని మూసివేయడంతో పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునే వ్యూహంలో భాగంగా భారతదేశంలో కాలుష్య మండలి నిర్ధారించింది.

ఫోక్ సింగర్ నాగదుర్గకు బంపర్ ఆఫర్

ఆ టాప్ బ్యానర్‌లో హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్! 'కాపోళ్ల ఇంటికాడా', 'పేరుగల్ల పెద్దిరెడ్డి', 'దారి పొంటొతుండు' వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై తన మార్కు జానపద నృత్యాలతో సెన్సేషన్ సృష్టించిన ఈ తెలంగాణ జానపద కళాకారిణి, ఇప్పుడు ఏకంగా సిల్వర్ స్క్రీన్ పై హీరోయిన్‌గా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ప్రముఖ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కి చెందిన 'సుకుమార్ రైటింగ్స్' మరియు సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కి చెందిన 'బన్నీ వాస్ ప్రొడక్షన్స్' సంయుక్తంగా నిర్మిస్తున్న ఒక క్రేజీ ప్రాజెక్టులో నాగదుర్గకు హీరోయిన్‌గా లక్కీ ఛాన్స్ దక్కింది. ఈ సినిమాలో హీరోగా వైవిధ్యమైన పాత్రలతో టాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియదర్శి నటించబోతున్నాడు. ఈ సినిమాతో వంశీ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. 'కాపోళ్ల ఇంటికాడా', 'పేరుగల్ల పెద్దిరెడ్డి', 'దారి పొంటొతుండు' వంటి విలక్షణమైన జానపద గీతాలతో, తన అద్భుతమైన నృత్యంతో యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకున్న ప్రముఖ ఫోక్ సింగర్, డాన్సర్ నాగదుర్గ టాలీవుడ్‌లో బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఇప్పటికే 'కలివి వనం' అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే 'కలివి వనం' అనే ఓ విలక్షణమైన చిత్రంలో నటించిన నాగదుర్గ, ఆ తర్వాత తమిళంలోనూ ఓ క్రేజీ ప్రాజెక్ట్ లో నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ల నిర్మాణంలో, ప్రియదర్శి సరసన లీడ్ రోల్ పొంది ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది. ఈ కాంబినేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, టైటిల్ మరియు పూర్తి నాగదుర్గ పల్లెటూరి నైపథ్యం, ఆమె సహజ సిద్ధమైన నటన, హావభావాలు ఈ చిత్రానికి ప్రధాన బలం కానున్నాయని తెలుస్తోంది. ఈ కాంబినేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు, టైటిల్ మరియు పూర్తి నటీనటుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు సమాచారం.

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసు

-అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు

హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. జూన్ 22న సోమవారం వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో అల్లు అర్జున్‌ను 11వ నిందితుడిగా చిక్కడపల్లి పోలీసులు చేర్చారు. సంధ్య థియేటర్ యాజమాన్యాన్ని 1 నుంచి 10వ నిందితులుగా పేర్కొన్నారు. మొత్తం 19 మందికి కోర్టు సమన్లు జారీ చేయగా, 23 మందిపై ఇప్పటికే పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. 2024 డిసెంబర్ 4న సంధ్య థియేటర్‌లో 'పుష్ప 2' ప్రీమియర్ సందర్భంగా తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ లీగల్ టీమ్ స్పందిస్తూ, సోమవారం జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ విషయంపై త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తాం అని తెలిపింది. సోమవారం హాజరుకావాలని ఆదేశం హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ లీగల్ టీమ్ స్పందిస్తూ, సోమవారం జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ విషయంపై త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తాం అని తెలిపింది. సోమవారం హాజరుకావాలని ఆదేశం హైదరాబాద్: సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ లీగల్ టీమ్ జూన్ 22న సోమవారం వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించిన వివిధ వ్యక్తులు, సంస్థల పాత్రలు, బాధ్యతలపై పోలీసులు దర్యాప్తు కేసులో టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. జూన్ 22న సోమవారం వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించిన వివిధ వ్యక్తులు, సంస్థల పాత్రలు, బాధ్యతలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. సోమవారం జరగనున్న విచారణ ఈ కేసులో కీలక పరిణామంగా మారనుంది.

మరాఠీ సినిమాకు షారుఖ్ ఖాన్ ఆర్థిక సాయం



మరాఠీ సినిమాకు షారుఖ్ ఖాన్ ఆర్థిక సాయం.. కట్ చేస్తే రూ.80 కోట్ల బాక్సాఫీస్ వసూళ్లు! బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కేవలం తెరపైనే కాదు, నిజ జీవితంలోనూ 'కింగ్' అనిపించుకున్నాడు. ఆయన చేసిన ఒక చిన్న సాయం, ఒక ప్రాంతీయ సినిమాను ఏకంగా రూ. 80 కోట్ల క్లబ్‌లో చేరేలా చేసింది. ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్న మరాఠీ చిత్రం 'దేవూల్ బంద్ 2' ఘన విజయం వెనుక షారుఖ్ ఖాన్ చూపిన ఉదారత, సినిమాపై ఆయనకున్న ప్రేమే కారణమని చిత్ర దర్శకుడు ప్రవీణ్ తార్దే తాజాగా వెల్లడించారు. చిత్ర దర్శకుడు ప్రవీణ్ ఈ విషయంపై మాట్లాడుతూ.. ఈ సినిమా విడుదలకు ముందు థియేటర్లలో ప్రదర్శించడానికి అవసరమైన డిజిటల్ సినిమా ప్యాకేజీ బిల్లు సుమారు రూ. 42 లక్షలు అయింది. అయితే చిన్న బడ్జెట్‌తో తెరకెక్కిన మరాఠీ సినిమా కావడంతో, చిత్ర యూనిట్ అంత పెద్ద మొత్తాన్ని చెల్లించలేక తీవ్ర ఇబ్బందుల్లో పడింది. సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయాలనే ఆశ ఉన్నా, చేతిలో డబ్బు లేక ఏం చేయాలో పాలుపోని స్థితిలో మేము షారుఖ్ ఖాన్‌కు చెందిన 'రెడ్ చిల్లీస్' టీమ్‌ను సాయం కోరాం. అయితే ఈ సమస్య షారుఖ్ ఖాన్ దృష్టికి వెళ్లగానే ఆయన వెంటనే స్పందించారు. సినిమా వివరాలను అడిగి తెలుసుకుని, ఇది చాలా మంచి మరాఠీ సినిమా. ఆ రూ. 42 లక్షల బిల్లును పూర్తిగా మాఫీ చేయండి. వెంటనే ఇజ్జూ క్లియర్ చేసి సినిమా విడుదలకు సహకరించండి అని అధికారులను ఆదేశించారు. కట్ చేస్తే రూ.80 కోట్ల బాక్సాఫీస్ వసూళ్లు! బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ కేవలం తెరపైనే కాదు, నిజ జీవితంలోనూ 'కింగ్' అనిపించుకున్నాడు. ఆయన చేసిన ఒక చిన్న సాయం, ఒక ప్రాంతీయ సినిమాను ఏకంగా రూ. 80 కోట్ల క్లబ్‌లో చేరేలా చేసింది. ఇక షారుఖ్ ఖాన్ చూపిన ఈ చొరవతో సినిమా సజావుగా విడుదలైంది. చేతిలో డబ్బు లేక ఏం చేయాలో పాలుపోని స్థితిలోథియేటర్లలోకి వచ్చిన అనంతరం 'దేవూల్ బంద్ 2' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 81.78 కోట్లు రాబట్టి, విజయవంతంగా రూ. 100 కోట్ల క్లబ్ వైపు దూసుకుపోతోంది. 2015లో వచ్చిన సూపర్ హిట్ 'దేవూల్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ఈ సినిమాకు ప్రవీణ్ తార్దే దర్శకత్వం వహించారు. సమాజంలో రైతు ఆత్మహత్యలు, విశ్వాసం-నాస్తికత్వం మధ్య జరిగే వైరుధ్యాన్ని ఇందులో అద్భుతంగా చూపించారు. స్నేహల్ తార్దే ప్రధాన పాత్ర పోషించగా, సీనియర్ నటుడు మోహన్ జోషి 'స్వామి సమర్థ్' పాత్రలో అలరించారు. సినిమా ఫలితం ఎలా ఉంటుందో తెలియని క్లిష్ట సమయంలో షారుఖ్ ఖాన్ చేసిన ఈ భారీ సాయాన్ని తాము ఎప్పటికీ మర్చిపోలేమని చిత్ర యూనిట్ ఎమోషనల్ అయింది. త్వరలోనే ఈ సినిమాను కింగ్ ఖాన్‌కు ప్రత్యేకంగా ప్రదర్శించి, తమ కృతజ్ఞతలు తెలుపుకుంటామని వారు పేర్కొన్నారు.

రణ్‌వీర్ 'డాన్ 3' వివాదం

18 నెలలు ఇంటర్వ్యూలు బంద్! బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ 'డాన్ 3' వివాదంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ అంశంపై కనీసం 18 నెలల పాటు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, అలాగే ఏ జర్నలిస్టుకు ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ 'డాన్ 3' వివాదంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ అంశంపై కనీసం 18 నెలల పాటు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, అలాగే ఏ జర్నలిస్టుకు ఇంటర్వ్యూలు ఇవ్వకూడదని ఆయన నిర్ణయించుకున్నట్లు సమాచారం. తన తదుపరి చిత్రం 'ప్రళయ్' విడుదల అయ్యేవరకు ఈ మౌనం కొనసాగుతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ఒక బాలీవుడ్ మీడియా రణ్‌వీర్‌ని కలిసిన అనంతరం మాట్లాడుతూ.. మేము రణ్‌వీర్‌ను వ్యక్తిగతంగా కలిశాము. 'డాన్ 3' వివాదంపై మాట్లాడనని, కనీసం 18 నెలల పాటు ఇంటర్వ్యూలు ఇవ్వనని ఆయన స్పష్టం చేశారని తెలిపింది. రణ్‌వీర్ సింగ్, ఫర్హాన్ అక్తర్ మధ్య 'డాన్ 3' విషయంలో తలెత్తిన విభేదాలు బాలీవుడ్‌లో పెద్ద వివాదంగా మారాయి. క్రియేటివ్ డిఫరెన్సెస్ కారణంగా రణ్‌వీర్ ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. వరుసగా షూటింగ్ వాయిదా పడటం, ఫైనల్ స్క్రిప్ట్ లాక్ కాకపోవడంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు కూడా టాక్ వినిపించింది. సాధారణ కాస్టింగ్ మార్పులా కనిపించిన ఈ వ్యవహారం కాస్తా చట్టపరమైన వివాదానికి దారితీసింది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ నుంచి రూ.45 కోట్ల నష్టపరిహారం డిమాండ్ చేయగా, ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఆయనపై నాన్-కోఆపరేషన్ డైరెక్టివ్ జారీ చేసింది. అయితే ప్రస్తుతం ఆ ఆదేశాలను ఉపసంహరించుకున్నారు. షూటింగ్ వాయిదా పడటం, ఫైనల్ స్క్రిప్ట్ లాక్ కాకపోవడంతో ఆయనఇదిలా ఉండగా, రణ్‌వీర్ నటిస్తున్న 'ప్రళయ్' చిత్రం పోస్ట్-అపోకలిప్టిక్ జాంబీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. శిథిలమైన ముంబై నగరం నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో ూ×-డ్రివెన్ విజువల్స్‌ను వాడనున్నారు. దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా ఈ సినిమాతో థియేట్రికల్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. గతంలో 'స్కామ్ 1992', 'లూటేరే' సిరీస్‌లకు సహ దర్శకత్వం వహించిన జై, రియలిస్టిక్ కథనాలకు పేరుగాంచారు. డిమాండ్ చేయగా, ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఆయనపై హన్సల్ మెహతా, సమీర్ నాయర్‌కు చెందిన అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. స్క్రిప్ట్ పనులు పూర్తి కావడంతో త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. 'ప్రళయ్' విడుదల అయ్యేవరకు 'డాన్ 3' వివాదంపై రణ్‌వీర్ మౌనం వహించనున్నట్లు తెలుస్తోంది.



త్రిమూర్తులు ఫ్యాన్‌గా బయటకు వస్తారు

వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. ఈనెల 19న సినిమా రిలీజ్ కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిర్మాత కేఎస్ రామారావు, దామోదర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కేఎస్ రామారావు మాఘట్లాడుతూ,'నవీన్ చేసిన సినిమాల్లో దాదాపు అన్నీ హిట్టే అయ్యాయి. టీజర్, ట్రైలర్ చాలా రిఫ్రెషింగ్‌గా కనిపించాయి. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'ఈ చిత్రంతో వడ్డే నవీన్ కమ్ బ్యాక్ ఇస్తుండటం ఆనందంగా ఉంది. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ మూవీ మంచి విజయం సాధించాలని ఆశిస్తున్నానుఅని దామోదర్ ప్రసాద్ చెప్పారు. రాశీ సింగ్ మాట్లాడుతూ, 'నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన కమల్ కి థ్యాంక్స్. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ చిత్రమిది అని తెలిపారు. 'కొత్త దర్శకుడిని ఇంతలా నమ్మి అవకాశం ఇచ్చిన వడ్డే నవీన్ కి థ్యాంక్స్. ఆయనే నాకు ఈ పునాది వేశారు. ఆయనతో చేసిన ఈ ప్రయాణం ఎప్పటికీ నాకు గుర్తుండిపోతుంది. కార్తిక్ విజువల్స్, కళ్యాణ్ ఆర్ఆర్ అద్భుతంగా ఇచ్చారు. గత 12 ఏళ్ళగా వడ్డే నవీన్ మీద మీ ప్రేమ, అభిమానాన్ని చూపిస్తున్నారు. ఇప్పుడు కూడా వడ్డే నవీన్ మీద ప్రేమతో సినిమాకి వస్తే.. త్రిమూర్తులు ఫ్యాన్‌గా బయటకు వెళ్తారు. జెన్ జీ కి కావాల్సిన కంటెంట్ కూడా ఇందులో ఉంటుంది. ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం- అని దర్శకుడు కమల్ తేజ నార్ల చెప్పారు.ఈ సినిమాలోని పాయింట్, కథ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉం టుంది. ఈ కథ నాకు చాలా నచ్చింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా సినిమా ఉంటుంది. ప్రస్తుతం ప్రేక్షకులు సినిమాల్ని చూసే తీరు మారింది. కేవలం కుటుంబ కథా చిత్రాలు, ప్రేమ కథా చిత్రాల్ని ఇస్తే సరిపోవడం లేదు. అన్ని అంశాల్ని జోడించి సరికొత్త పాయింట్, కంటెంట్‌ను ప్రేక్షకులు ఊహించినట్టుగా సిస్టంలో ఉంటూనే పోరాడే కానిస్టేబుల్ పాత్రలో నేను కనిపిస్తాను. ఈ సినిమా చాలా వరకు రియలి స్టిక్‌గానే ఉంటుంది. ఇన్వెస్టి గేటివ్ థ్రిల్లర్‌లా ఉండదు. అవసరం ఉన్న చోట మాత్రమే ఫైట్, పాటలను పెట్టాం.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037, Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449